# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 249 (కాంప్లిమెంటరీ కాపీ) 26-5-2024 పేజీలు : 12

Digital Edition


### వేల కోట్లు దోచుకుని


## ఢిల్లీకి పంపిస్తున్నారు

- రైస్ మిల్లర్లతో నేతలు కుమ్మక్కు
- సివిల్ సప్లయ్స్‌లో భారీ స్కామ్
- ఉత్తమ్‌పై నాకు నమ్మకం లేదు
- విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలి
- బీజేపీ నేత బండి సంజయ్



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ విరుచుకుపడ్డారు. రైస్ మిల్లర్లతో కాంగ్రెస్ నేతలు కుమ్మక్కయారని అన్నారు. వేల కోట్లు దోచుకుని ఢిల్లీకి పంపుతున్నారని ఆరోపించారు. నల్గొండ జిల్లా బీజేపీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. పౌరసరఫరాల శాఖలో అతిపెద్ద కుంభకోణం జరిగిందని అన్నారు. రైస్ మిల్లర్లతో కాంగ్రెస్ నాయకులు కుమ్మక్కయ్యారని బండి సంజయ్ అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డిపై తనకు నమ్మకం ఉందని..

మిగితాది 2లో...



# రైతులందరికీ బోనస్‌ను వర్తింపజేయాలి

-రైతులందరికీ బోనస్‌ను వర్తింపజేయాలి
జూన్ మొదటి వారంలోనే పెట్టుబడి సహాయమందించాలి
- గుడిసెవాసులకు 120 గజాల స్థలం కేటాయించి పట్టాలివ్వాలి : సీఎం రేవంత్‌రెడ్డికి సీపీఐ(ఎం) వినతి

– హైదరాబాద్

రాష్ట్రంలో ప్రజలు, రైతులు, ఇండ్లు లేని పేదలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రతినిధి బృందం ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి నాగయ్య, జూలకంటి రంగారెడ్డి, ఎస్ వీరయ్య కలిసి వినతిపత్రం సమర్పించారు. రైతులకు బోనస్ చెల్లిస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ సన్న బియ్యానికి మాత్రమే చెల్లిస్తామనటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అత్యధికమంది రైతులు దొడ్డు బియ్యం పండిస్తున్న విషయం ముఖ్యమంత్రికి తెలిసిందే. అందువల్ల బోనస్ చెల్లింపు రైతులందరికీ వర్తింపజేయాలని కోరారు. వర్షాకాలం రాబోతున్నది. రైతులకు పెట్టుబడి సహాయం సకాలంలో అందించాలనీ, ఎన్నికల సమయంలో వాగ్దానం చేసిన మేరకు రైతుభరోసా జూన్ మొదటి వారంలోనే రైతుల అకౌంట్‌లో పడేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు, సాగుభూమి తదితర సమస్యలపై ఆందోళనల సందర్భంగా పెట్టిన కేసులు ఉపసంహరించుకుంటామంటూ సీఎం వాగ్దానం చేశారు. ఎన్నికల సందడి అయిపోయిన నేపథ్యంలో వెంటనే ఆ కేసులను ఉపసంహరించాలని కోరారు. ఇండ్ల స్థలాలకు పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామంటూ ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానాన్ని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న కాలంలోనే ఇండ్లు లేని పేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్నారనీ, రెండున్నరేండ్లుగా వారు అక్కడే నివాసముంటున్నారనీ, వారికి పట్టాలిస్తామంటూ గతంలో సీపీఐ(ఎం) ప్రతినిధివర్గానికి సీఎం వాగ్దానం చేసిన మేరకు పేదలు గుడిసెలు వేసుకున్నచోట, ప్రతి కుటుంబానికి 120 గజాల స్థలం కేటాయించి పట్టాలివ్వాలని విజ్ఞప్తి చేశారు.

### కామారెడ్డి జిల్లా వైద్యాధికారి

## లక్ష్మణ్‌సింగ్‌పై సస్పెన్షన్ వేటు

సిద్దిపేట టైమ్స్, కామారెడ్డి

మహిళా వైద్యాధికారులను లైంగికంగా వేధించినట్టు తేలడంతో కామారెడ్డి జిల్లా వైద్యాధికారి(డీఎంహెచ్‌వో) లక్ష్మణ్‌సింగ్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు వైద్యారోగ్యశాఖ కార్యదర్శి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. లైంగిక వేధింపుల ఆరోపణలతో లక్ష్మణ్‌సింగ్‌ను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఈ వ్యవహారంలోనే జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్‌నాయక్‌పై

మిగితాది 2లో...

## ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారం

- సోమవారం ఎన్నికలు
- 8 నుంచి సాయంత్రం 4 దాకా పోలింగ్
- జూన్ 5వ తేదీన ఓట్ల లెక్కింపు



ఖమ్మం - వరంగల్ - నల్లగొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారం నేటితో ముగిసింది. ఈ ఉప ఎన్నికకు సంబంధించి ఎన్నికల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 27న ఉప ఎన్నికకు పోలింగ్ ప్రక్రియ జరగనుంది. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం

మిగితాది 2లో...

### కేటీఆర్‌పై ఈసీకి

## ఫిర్యాదు చేస్తాం

- తీన్మార్ మల్లన్నపై కామెంట్లు సరికావు
- ఈసీనే అభ్యర్థిగా అర్హుడని చెప్పింది
- కేటీఆర్ తన కామెంట్లు రివర్స్ తీసుకోవాలి
- కాంగ్రెస్ నేత మల్లు రవి ఫైర్



సిద్దిపేట ప్రతినిధి

భారాస ఎమ్మెల్సీ అభ్యర్థి బిట్స్ పిలానీలో చదివారని ప్రచారం చేస్తున్న నాయకులు ఆ కళాశాలలో చదివిన వారిని మాత్రమే ఓట్లు అడుగుతారా? అని కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి ప్రశ్నించారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. "ఆ కళాశాల వారే పట్టభద్రులు.. మిగిలిన వారు కాదన్నట్లుగా

మిగితాది 2లో...

### విద్యా సంవత్సర

## క్యాలెండర్ విడుదల

- జూన్ 12 నుంచి స్కూల్స్ స్టార్ట్
- 2025, ఏప్రిల్ 23 దాకా స్కూల్స్
- అక్టోబర్ 2 నుంచి 14 దాకా దసరా సెలవులు
- రిలీజ్ చేసిన విద్యా శాఖ అధికారులు



.హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం 202425 విద్యా సంవత్సర క్యాలెండర్‌ను విడుదల చేసింది. జూన్ 12, 2024 నుంచి రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. 2025, ఏప్రిల్ 23 వరకు పాఠశాలలు కొనసాగనున్నాయి.


మిగితాది 2లో...

### పదో తరగతి సప్లిమెంటరీ

## హాల్ టికెట్లు విడుదల

- జూన్ 3 నుంచి 13 దాకా ఎగ్జామ్స్
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- ఉదయం.. మధ్యాహ్నాం.. పరీక్షల నిర్వహణ

2లో..



## 100% తెలంగాణ విద్యార్థులకే దక్కాలి

- మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ కోటా సీట్లు
- జూన్ మూడో వారం నుంచి అడ్మిషన్ల ప్రక్రియ
- ప్రభుత్వం స్పందించాలి
- అన్యాయం చేస్తే సహించం
- మాజీ మంత్రి హరీశ్ రావు

2లో..

## హామీలన్నీ అమలు చేస్తే..రాజకీయ సన్యాసం

- కాంగ్రెస్‌కు ఈటల సవాల్
- ఇచ్చిన మాట తప్పింది కాంగ్రెస్
- డిక్లరేషన్ల పేరుతో మోసం చేసింది
- 6నెలలైనా పట్టించుకోలేదు
- బీజేపీ నేత ఈటల రాజేందర్



సిద్దిపేట ప్రత్యేక ప్రతినిధి

అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ మాటలు తప్ప హామీల అమలు లేదని బీజేపీ నేత ఈటల రాజేందర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అన్నింటినీ అమలు చేస్తే రాజకీయ సన్యాసం చేస్తానని సవాలు విసిరారు. వరంగల్‌ఖమ్మంనల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో

మిగితాది 2లో...

## గూగుల్ మ్యాప్స్ ను నమ్ముకుని నేరుగా చెరువులోకి..

- కేరళలో ప్రమాదంలో చిక్కుకున్న హైదరాబాదీలు
- అలప్పుజ వైపు వెళ్తుండగా ఘటన
- కేరళలో కుండపోత వర్షా లు
- నలుగురు సభ్యుల హైదరాబాద్ బృందం

.సిద్దిపేట ప్రత్యేక ప్రతినిధి

గూగుల్ మ్యాప్స్ ఉపయోగించి హైదరాబాద్ కు చెందిన ఓ పర్యాటక బృందం దక్షిణ కేరళలోని కురుప్పంతార సమీపంలో నీటితో నిండిన వాగులోకి దూసుకెళ్లింది. శుక్రవారం రాత్రి ఓ మహిళతో సహా నలుగురు సభ్యుల బృందం అలప్పుజ వైపు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. కేరళలో ఇప్పుడు కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఆ భారీ వర్షాల కారణంగా వాగు నుంచి పొంగిపొర్లుతున్న నీటితో తాము ప్రయాణిస్తున్న రహదారి

మిగితాది 2లో...



## ముగిసిన ఆరో విడత ఎన్నికలు

- వెస్ట్ బెంగాల్‌లో 78 శాతం పోలింగ్
- పలుచోట్ల ఘర్షణలు
- 8 రాష్ట్రాల్లోని 58 సెగ్మెంట్ లకు పోలింగ్
- సాయంత్రం 6 దాకా కొనసాగిన పోలింగ్

న్యూఢిల్లీ

ఆరో దశ లోక్ సభ ఎన్నికల పోలింగ్ శనివారం సాయంత్రం 6 గంటలకు ముగిసింది. ఆరు గంటల వరకు పోలింగ్ కేంద్రాల్లో క్యూ లైన్లలో ఉన్నవారికి కూడా ఓటేసే అవకాశం కల్పిస్తున్నారు. పశ్చిమ బెంగాల్ లో ఆరో దశ లోక్ సభ ఎన్నికల్లో సాయంత్రం 5 గంటల వరకు 77.99 శాతం పోలింగ్ నమోదైంది. తమ్లుక్, కాంతి, ఘటాల్, ఝార్గ్రామ్, మేదినిపూర్, పురూలియా, బంకురా, బిష్ణుపూర్ నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. సాయంత్రం 5 గంటల వరకు అత్యధికంగా

మిగితాది 2లో...

# వేల కోట్లు దోచుకుని ఢిల్లీకి పంపిస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

కానీ ఆయన కత్తి తీయడం లేదన్నారు. రైస్ మిల్లర్ల నుంచి ఏ నాయకుడికి ఎంత ముట్టిందో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆ శాఖలో జరిగిన అక్రమాలు, అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని అన్నారు. పౌరసరఫరాల శాఖ నష్టాల్లో ఎందుకు ఉందో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నాలు బీజేపీ చేయదని బండి సంజయ్ తెలిపారు. ప్రభుత్వాన్ని పడగొట్టే అవకాశాన్ని కాంగ్రెస్ నేతలు ఇంకొకరికి ఇవ్వరని ఎద్దేవా చేశారు. పార్లమెంటు ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్ నేతలు రోడ్లపై తిరిగే పరిస్థితి ఉండదని విమర్శించారు.

# కేటీఆర్‌పై ఈసీకి ఫిర్యాదు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడటం సరి కాదు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను కించపరుస్తూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా. పట్టభద్రులపై భారాస వైఖరి ఏంటో వారి మాటల్లోనే తెలుస్తోంది. తీన్మార్ మల్లన్న పోటీకి అర్హుడని ఎలక్షన్ కమిషన్ అంగీకరించింది. కాబట్టి కేటీఆర్ తన మాటలను ఉపసంహరించుకోవాలి. ఆ వ్యాఖ్యలను ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకెళ్తాం. ఈసీ వెంటనే చర్యలు తీసుకోవాలి.

జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోనియాగాంధీ వస్తున్నారు. ఆమెను ఘనంగా సన్మానిస్తాం. తెలంగాణ సాధన కోసం పని చేసిన అన్ని పార్టీలను వేడుకలకు ఆహ్వానిస్తున్నాం. 27న జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ గురించి సీపీఐ, సీపీఎం, తెజస నేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఆ పార్టీలన్నీ తీన్మార్ మల్లన్నను గెలిపించాలని తీర్మానించాయి. మల్లన్న ఎమ్మెల్సీగా గెలిచాక కాంగ్రెస్ భావజాలాన్ని సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్తారు. శాసన మండలిలో పట్టభద్రులు, నిరుద్యోగులు, మహిళల గురించి తన గొంతు వినిపిస్తారు" అని మల్లు రవి తెలిపారు.

# ముగిసిన ఆరో విడత ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

బిష్ణుపూర్ లో 81.47 శాతం, తమ్లుక్ లో 79.79 శాతం, ఝార్గ్రామ్ లో 79.68 శాతం, ఘటాలలో 78.92 శాతం, మేదినీపూర్లో 77.57 శాతం, బంకురాలో 76.79 శాతం, కంథిలో 7.7 శాతం పోలింగ్ నమోదైంది. పురూలియా నియోజకవర్గంలో అత్యల్పంగా 74.09 శాతం పోలింగ్ నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా 15,600 పోలింగ్ కేంద్రాల్లో 73,63,273 మంది పురుషులు, 71,70,822 మంది మహిళలు, 133 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 1,45,34,228 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

**58 నియోజకవర్గాల్లో పోలింగ్**

6 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 58 లోక్‌సభ స్థానాలకు శనివారం పోలింగ్ ముగిసింది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ఆరో విడతలో 58 లోక్‌సభ స్థానాలకు మొత్తం 889 మంది అభ్యర్థుల పోటీ చేస్తున్నారు. ఇందులో ఢిల్లీ 7, హర్యానా 10, యూపీ 14, పశ్చిమబెంగాల్ 8, బిహార్ 8, ఒడిశా 6, జార్ఖండ్ 4, జమ్మూకశ్మీర్‌లో 1 స్థానానికి పోలింగ్ జరిగింది. మరోవైపు ఒడిశాలోని 42 అసెంబ్లీ నియోజకవర్గాలకు కూడా ఆరో దశలోనే ఎన్నికలు జరిగాయి. ఇక్కడ లోక్‌సభ ఎన్నికలతో పాటే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఢిల్లీ, హర్యానాలోని అన్ని పార్లమెంట్ స్థానాలకు ఈ దశలోనే ఎన్నికలు జరుగుతున్నాయి. ఆరో విడత లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రముఖుల్లో మాజీ ముఖ్యమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్ (హర్యానా)తో పాటు మెహబూబా ముఫ్తీ (జమ్మూకశ్మీర్) ఉన్నారు.

# గూగుల్ మ్యాప్స్ ను నమ్ముకుని నేరుగా చెరువులోకి..

(మొదటి పేజీ తరువాయి)

నిండిపోయిందని, పర్యాటకులకు ఈ ప్రాంతం తెలియకపోవడంతో గూగుల్ మ్యాప్స్ ఉపయోగించి నావిగేట్ చేస్తూ నేరుగా జలాశయంలోకి వెళ్లారని వారు తెలిపారు. అదృష్టవశాత్తూ..

సమీపంలోని పోలీసు పెట్రోలింగ్ యూనిట్, స్థానికుల ప్రయత్నాల వల్ల హైదరాబాద్ కు చెందిన ఆ నలుగురు ప్రయాణికులు ప్రాణాపాయం లేకుండా తప్పించుకోగలిగారు. కానీ వారి వాహనం పూర్తిగా నీటిలో మునిగిపోయింది. దాన్ని బయటకు తీసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కడుతుర్తి పోలీస్ స్టేషన్ అధికారి ఒకరు తెలిపారు. కేరళలో ఇలాంటి ఘటన జరగడం ఇదే తొలిసారి కాదు. గత ఏడాది అక్టోబర్ లో గూగుల్ మ్యాప్స్ సూచనలను పాటించి.. తమ కారుతో పాటు నదిలో పడి ఇద్దరు యువ వైద్యులు మరణించారు. ఈ ఘటన నేపథ్యంలో వర్షాకాలంలో ప్రయాణాలు చేస్తున్న సమయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని కేరళ పోలీసులు సూచించారు.

# కామారెడ్డి జిల్లా వైద్యాధికారి లక్ష్మణ్‌సింగ్‌పై సస్పెన్షన్ వేటు

(మొదటి పేజీ తరువాయి)


కూడా ఓ కేసు నమోదైంది. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా పర్యవేక్షణ చేయాల్సిన డీఎంహెచ్‌వో అనుచితంగా ప్రవర్తించడంతో దుమారం చెలరేగింది. ఈ నెల 8న జిల్లా కేంద్రంలో జరిగిన ఆరోగ్యశాఖ సమీక్షా సమావేశంలో ఈ విషయం వెలుగు చూసింది. అందులో డీఎంహెచ్‌వో తమతో అసభ్యంగా మాట్లాడారని కొందరు మహిళా వైద్యాధికారులు ఆరోపించారు. తర్వాత రోజు వారు కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంలో మొదట ఐదుగురు, ఆ తర్వాత ఇద్దరు మహిళా వైద్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో డీఎంహెచ్‌వోపై లైంగిక వేధింపుల ఆరోపణలకు సంబంధించి ఏడు కేసులు నమోదయ్యాయి.

# కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు రేవంత్

హైదరాబాద్

బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను శనివారం సాయంత్రం సీఎం రేవంత్‌రెడ్డి సందర్శించారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి కమాండ్ కంట్రోల్‌కు వచ్చిన ఆయనకు సీఎస్ శాంతికుమారి, డీజీపీ రవి గుప్తా ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. అనంతరం అక్కడి సెక్యూరిటీ వింగ్, డ్రగ్స్ కంట్రోల్ వింగ్‌లను సీఎం పరిశీలించారు. అధికారుల విధుల గురించి తెలుసుకుని, వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నార్కోటిక్స్ బ్యూరోకు బడ్జెట్ కేటాయించిన నేపథ్యంలో దానిపై చర్చించారు. డ్రగ్స్ నిర్మూలనకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కమాండ్ కంట్రోల్ సెంటర్లోనే ఇతర విభాగాల అధికారులతోనూ సీఎం సమీక్ష చేపట్టారు. రాబోయే వర్షాకాలానికి సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై చర్చించారు. పోలీస్, ట్రాఫిక్, జీహెచ్ఎంసీ, విద్యుత్, వాతావరణశాఖతో పాటు ఇతర విభాగాల అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.



# జాబ్ క్యాలెండర్ పెద్ద మోసం



ప్రభుత్వ ఉద్యోగాలకు నిర్వహించే రాత పరీక్షలకు రూపాయి కూడా ఫీజు తీసుకోనని రేవంత్ అన్నాడు. టెట్ ఫీజును 400 నుంచి 2 వేలు చేశాడు. ఇది వాస్తవం. ఇంకో దారుణం ఏంటంటే.. మేం కష్టపడి పరిశ్రమలు తెస్తే..వాటిని రేవంత్ పాతరేస్తున్నాడు. ఫార్మా సిటీ పేరిట 12 వేల ఎకరాల్లో ప్రపంచంలోనే అతిపెద్ద ఫార్మా క్లస్టర్ పెట్టి, ప్రత్యక్షంగా, పరోక్షంగా 5 లక్షల ఉద్యోగాల సృష్టికి రంగంమంతా సిద్ధం చేస్తే దానిని కూడా రేవంత్ రద్దు చేశారు. ఫార్మా సిటీని పక్కనపెట్టి.. రియల్ ఎస్టేట్ చేస్తానని రేవంత్ రెడ్డి అంటున్నాడని కేటీఆర్ ధ్వజమెత్తారు.

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక 32 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పుకుంటున్న రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఆ 32 వేల ఉద్యోగాల భర్తీకి సంబంధించిన వివరాలను కేటీఆర్ బట్టబయలు చేశారు. ఈ ఉద్యోగాలకు రేవంత్ కేవలం నియామక పత్రాలు మాత్రమే అందజేసినట్లు కేటీఆర్ స్పష్టం చేశారు. 32,517 ఉద్యోగాలు ఇచ్చింది కేసీఆరేనని కేటీఆర్ తేల్చిచెప్పారు.

తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తాము అధికారంలోకి 30 వేల ఉద్యోగాలు ఇచ్చానని రేవంత్ రెడ్డి, మంత్రులు ఊదరగొడుతున్నారు. మీరు 30 వేల ఉద్యోగాలు ఇచ్చిన మాట వాస్తవం అయితే ఏ తేదీన నోటిఫికేసన్ ఇచ్చారు. రాతపరీక్ష ఎప్పుడు నిర్వహించారు. ఫలితాలు ఎప్పుడు ఇచ్చారో తెలంగాణ నిరుద్యోగులకు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను. కానీ వారు చెప్పరు. ఉద్యోగాల భర్తీ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఇష్టమొచ్చినట్టు అబద్ధాలు చెబుతున్నారు. 32 వేల ఉద్యోగాల భర్తీకి సంబంధించిన వివరాలను వెల్లడిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.

గురుకులాల్లో 9,210 టీజీటీ, పీజీటీ పోస్టుల భర్తీకి ఏప్రిల్ 2023లో నోటిఫికేషన్ ఇచ్చారు. ఆగస్టు 2023లో రాతపరీక్షలు నిర్వహించారు. ఫలితాలు మాత్రం ఫిబ్రవరి 2024లో విడుదలయ్యాయి. ఈ పోస్టుల భర్తీని కూడా తన ఖాతాలో వేసుకోవడం రేవంత్ రెడ్డి రాజకీయ దివాలాకోరు తనానికి నిదర్శనం అని చెప్పొచ్చు.

పోలీసు శాఖలో 17,516 ఉద్యోగాలకు ఏప్రిల్ 2022లో నోటిఫికేషన్ ఇచ్చాం. జూన్ 2023లో రాతపరీక్షలు నిర్వహించాం. అక్టోబర్ 4, 2023లో ఫలితాలు వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో భర్తీ ప్రక్రియ ఆగిపోయింది. పోలీసు ఉద్యోగాల భర్తీ కేసీఆర్ హయాంలోనే జరిగింది. రేవంత్ రెడ్డి నియామక పత్రాలు ఇచ్చి బుకాయించే ప్రయత్నం చేస్తున్నారు.

5,204 స్టాఫ్ నర్సు ఉద్యోగాల భర్తీకి డిసెంబర్ 2022లో నోటిఫికేషన్ జారీ చేసి, ఆగస్టు 2, 2023న రాతపరీక్ష నిర్వహించాం. డిసెంబర్ 23, 2023న ఫలితాలు ప్రకటించాం. ఇవి కూడా తానే ఇచ్చినట్టు రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నారు.

587 ఎస్ఐ, ఏఎస్ఐ పోస్టులకు ఏప్రిల్ 2022లో నోటిఫికేషన్ జారీ అయింది. ఏప్రిల్ 2023లో రాతపరీక్ష నిర్వహించి, ఆగస్టు 7 2023లో ఫలితాలు ప్రకటించాం. కానీ న్యాయపరమైన చిక్కుల వల్ల నియామక పత్రాలు ఇవ్వలేకపోయాం. పైన పేర్కొన్న ఉద్యోగాలకు రేవంత్ కేవలం నియామక పత్రాలు మాత్రమే ఇచ్చారు. 32 వేల ఉద్యోగాలు భర్తీ చేసింది మాత్రం కేసీఆర్ అని కేటీఆర్ స్పష్టం చేశారు. తొమ్మిదిన్నరేండ్ల కాలంలో 1.60 లక్షల ఉద్యోగాలు పూర్తిస్థాయిలో భర్తీ చేయగా, 32 వేల ఉద్యోగాలు కొన్ని కారణాల వల్ల ఆగిపోయాయి. ఇవి అవి మొత్తం కలుపుకుంటే కేసీఆర్ భర్తీ చేసిన ఉద్యోగాలు ఒక లక్షా 92 వేల పైచిలుకు ఉద్యోగాలు అని కేటీఆర్ తెలిపారు.

# 100% తెలంగాణ విద్యార్థులకే దక్కాలి



తెలంగాణ రాష్ట్రం అవతరించి పదేళ్లు పూర్తి అవుతున్న నేపథ్యంలో వైద్య విద్య ప్రవేశాలకు సంబంధించి స్థానికత అంశంపై స్పష్టత ఇవ్వడంతో పాటు, మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ కోట సీట్లు 100 శాతం సీట్లు తెలంగాణ విద్యార్థులకు దక్కేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మాజీ వైద్యారోగ్య శాఖ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. జూన్ మూడో వారంలో అడ్మిషన్ల ప్రక్రియ మొదలవుతున్న క్రమంలో ప్రభుత్వం తక్షణం స్పందించి స్పష్టత ఇచ్చేలా ఉత్తర్వులు జారీ చేయాలి. లేదంటే వైద్య విద్య చదివే అవకాశాలను తెలంగాణ విద్యార్థులు తీవ్రంగా కోల్పోతారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందున్న 20 మెడికల్ కాలేజీల్లోని 2,850 సీట్లలో కాంపిటెంట్ అథారిటీ కోటా కింద 1,900 సీట్లు ఉన్నాయి. ఇందులో 15 శాతం అన్ రిజర్వుడు కోటా అంటే 280 సీట్లు తెలంగాణ విద్యార్థులు కోల్పోతారు. దీంతోపాటు నిమ్స్ సహా ఇతర మెడికల్ కాలేజీల్లోని దాదాపు 150 పీజీ సీట్లు కోల్పోతారు అని హరీశ్‌రావు వెల్లడించారు.

**520 సీట్లు తెలంగాణ విద్యార్థులు కోల్పోవాల్సి వస్తుంది**

ఎంబీబీఎస్/పీజీ అడ్మిషన్ల ప్రక్రియ సమీపిస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ముఖ్యమైన విషయాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండటం దురదృష్టకరం. తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలు కాపాడడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందుతున్నది. ప్రభుత్వ తీరుతో తల్లిదండ్రులు, విద్యార్థులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టం మేరకు 2014 నుండి కన్వీనర్ కోటాలో 15 శాతం సీట్లకు తెలంగాణతో పాటు, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు సైతం పోటీపడే వెసులుబాటు కల్పించారు. ఇదే విధానం కొనసాగితే, 2014 తర్వాత ఏర్పాటు చేసిన కొత్త మెడికల్ కాలేజీల్లో కూడా 15 శాతం అన్ రిజర్వుడు కోటా అమలు చేయాల్సి ఉంటుంది. దీని వల్ల దాదాపు 520 సీట్లు తెలంగాణ విద్యార్థులు కోల్పోవాల్సి వస్తుంది. దీన్ని నివారించేందుకు గాను తెలంగాణ ప్రభుత్వం, అన్ రిజర్వుడు కోటాను కేవలం పాత 20 మెడికల్ కాలేజీలకు మాత్రమే పరిమితం చేసిందని హరీశ్‌రావు తెలిపారు. దీనికోసం ఏపీ రీఆర్గనైజషన్ ఆక్ట్, ఆర్టికల్ 371D నిబంధనలకు లోబడి తెలంగాణ స్టేట్ మెడికల్/డెంటల్ కాలేజెస్ అడ్మిషన్ రూల్స్‌కు సవరణ చేస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారం, 2014 జూన్ 2 తర్వాత ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీల్లోని కాంపిటేటివ్ అథారిటీ కోటాలోని 100 శాతం సీట్లను తెలంగాణ విద్యార్థులకే రిజర్వ్ చేయడం జరిగింది. ఈ నిర్ణయం వల్ల తెలంగాణ విద్యార్థులకు 520 మెడికల్ సీట్లు అదనంగా లభించాయి. అయితే ప్రస్తుతం జూన్ 2తో విభజన చట్టానికి కాలం చెల్లుతుండటంతో పాత మెడికల్ కాలేజీలోని 100 శాతం కన్వీనర్ కోటా సీట్లను కూడా తెలంగాణ విద్యార్థులకు దక్కేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు హరీశ్‌రావు.

**ఎంబీబీఎస్ సీట్లు 8340..**

తెలంగాణ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ సేవలు చేరువ చేయడంతో పాటు, తెలంగాణ విద్యార్థులకు వైద్య విద్య అందించేందుకు కేసీఆర్ గారు జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ప్రారంభించారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు ప్రభుత్వ, ప్రైవేటులో కలిపి రాష్ట్రంలో 20 మెడికల్ కాలేజీలు ఉంటే, ఇప్పుడు ఆ సంఖ్య 56కు చేర్చింది నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం. దీంతో తెలంగాణలో 2850 ఎంబీబీఎస్ సీట్లు మాత్రమే ఉంటే, ఇప్పుడు 8340 సీట్లకు పెరిగింది. ఎంబీబీఎస్, పీజీ సహా ఇతర వైద్య విద్య అభ్యసించాలనుకునే తెలంగాణ బిడ్డలకు పూర్తిస్థాయిలో న్యాయం జరగాలంటే, స్థానికత అంశంపై స్పష్టత ఇవ్వాలి. కన్వీనర్ కోటాలోని 100 శాతం సీట్లు తెలంగాణ విద్యార్థులకు దక్కేలా చూడాలి. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని డాక్టర్ కావాలనుకునే వైద్య విద్యార్థుల అవకాశాలు మెరుగుపరచాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# హామీలన్నీ అమలు చేస్తే.. రాజకీయ సన్యాసం

(మొదటి పేజీ తరువాయి)

ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. డిక్లరేషన్‌ల పేరుతో ఎన్నికల సమయంలో హడావుడి చేసిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు హామీల అమలును గాలికి వదిలేసిందని మండిపడ్డారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినా హామీలను నిలబెట్టుకోలేదని అన్నారు. ఆరు నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క ఉద్యోగం అయినా వచ్చిందా అని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ ఏమైందని నిలదీశారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఓటర్లకు డబ్బులు పంచుతున్నారని ఈటల రాజేందర్ ఆరోపించారు. రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న పార్టీలకు ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో గుణపాఠం నేర్పించాలని అన్నారు. నోటుతో ఓటును కొనాలని చూసేవారికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగనుంది. జూన్ 5వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, ములుగు, సిద్దిపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సీఎల్ ఇవ్వాలని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. 2021లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించారు. అయితే గతేడాది డిసెంబర్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపొందారు. దీంతో ఆయన తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో పట్టభద్రుల ఉపఎన్నిక అనివార్యమైంది. ఈ పోరులో మొత్తం 52 మంది అభ్యర్థులు ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏనుగుల రాకేశ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి తీన్మార్ మల్లన్న, బీజేపీ అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పోటీ చేస్తున్నారు.

# పదో తరగతి సప్లిమెంటరీ హాల్ టికెట్లు విడుదల

హైదరాబాద్

తెలంగాణ పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల హాల్ టికెట్లు విడుదలయ్యాయి. విద్యాశాఖ శనివారం హాల్ టికెట్లను వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచింది. ఎస్ఎస్సీ బోర్డు అధికారిక వెబ్ సైట్ https://bse.telangana.gov.in/ నుంచి హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు. ప్రధానోపాధ్యాయుల యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ తో లాగిన్ అయ్యి స్కూల్ వారీగా హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. తెలంగాణ పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను ఇప్పటికే డైరెక్టరేట్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ విడుదల చేసింది. జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. మే 16 వరకు ఎస్ఎస్సీ సప్లిమెంటరీ పరీక్షలకు ఫీజులను కట్టించుకున్నారు. అయితే రూ.50 ఆలస్య రుసముతో సప్లిమెంటరీ పరీక్షల ఫీజును సంబంధిత సబ్జెక్టు పరీక్షకు రెండు రోజుల ముందు కూడా విద్యార్థులు ప్రధానోపాధ్యాయులకు చెల్లించవచ్చు. అలా ఆలస్య రుసుముతో పరీక్ష ఫీజుల్ని చెల్లించిన వారి నామినల్ రోల్స్ జూన్ 14వ తేదీన ప్రధానోపాధ్యాయులు డీఈఓ కార్యాలయాల్లో సమర్పించాల్సి ఉంటుంది. ఆలస్య రుసుముతో పరీక్షలకు హాజరైన విద్యార్థుల నామినల్ రోల్స్‌ను డీఈఓలు జూన్ 18లోగా పంపాల్సి ఉంటుంది.

**పదో తరగతి పరీక్షల షెడ్యూల్ ఇలా**

జూన్ 3, 2024 నుంచి తెలంగాణ పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల్ని నిర్వహించనున్నారు. ప్రతి రోజు ఉదయం 9.30 నుంచి 12.30 వరకు పరీక్షలు నిర్వహిస్తారు.

జూన్ 3 ఫస్ట్ లాంగ్వేజ్, కంపోజిట్ పేపర్ 1, కంపోజిట్ కోర్సుల పరీక్షలు (కంపోజిట్ పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.50 వరకు)

జూన్ 5 సెకండ్ లాంగ్వేజ్ - జూన్ 6 థర్డ్ లాంగ్వేజ్

జూన్ 7 మ్యాథ్స్ -

జూన్ 8 ఫిజికల్ సైన్స్

జూన్ 10 బయాలజీ

జూన్ 11 సోషల్

జూన్ 12 ఓరియంటల్ సబ్జెక్టు పేపర్ 1( సంస్కృతం, అరబిక్)

జూన్ 13 ఓరియంటల్ లాంగ్వేజ్ పేపర్ 2

# విద్యా సంవత్సర క్యాలెండర్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

అక్టోబర్ 2 నుంచి 14 వరకు పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించారు. డిసెంబర్ 23 నుంచి 27 వరకు 5 రోజుల పాటు క్రిస్మస్ సెలవులు కాగా, వచ్చే ఏడాది జనవరి 13 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులను ప్రకటించారు. 2025, ఫిబ్రవరి 28లోపు పదో తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నారు. వచ్చే ఏడాది మార్చి నెలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించనున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని హైస్కూల్స్ ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ ఉదయం 9 నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు కొనసాగనున్నాయని పేర్కొన్నారు.

**229 పనిదినాలు**

తెలంగాణలో ఒకటి నుంచి 10వ తరగతుల వరకు అకడమిక్ క్యాలెండర్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ విద్యాసంవత్సరంలో మొత్తం 229 రోజులు స్కూల్స్ పనిచేయనున్నాయి. జూన్ 12, 2024న ప్రారంభమై ఏప్రిల్ 23, 2025తో ముగుస్తాయి. ఏప్రిల్ 24, 2025 నుంచి జూన్ 11, 2025 మొత్తం 49 రోజులు ఈ విద్యాసంవత్సరంలో వేసవి సెలవులు ఉంటాయి. అలాగే అక్టోబర్ 13 నుంచి 25 వరకు మొత్తం 13 రోజుల దసరా సెలవులు ప్రకటించారు. వచ్చే ఏడాది జనవరి 12 నుంచి 17వ తేదీ వరకు మొత్తం 6 రోజులు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. దీంతో పాటు ప్రతి రోజు ప్రభుత్వ పాఠశాలల్లో 5 నిమిషాల యోగా, మెడిటేషన్ క్లాసులు ఉండాయని ప్రకటించింది.

**పరీక్షల షెడ్యూల్**

అలాగే పరీక్షల షెడ్యూల్ ను విద్యాశాఖ ప్రకటించింది. జులై 31, 2024లోగా ఫార్మేటివ్ అసెస్మెంట్ 1 పరీక్షలు, సెప్టెంబర్ 30, 2024 లోపు ఫార్మేటివ్ అసెస్మెంట్ 2 పరీక్షలను నిర్వహించాలని ఆదేశించారు. అదే విధంగా ఈ ఏడాది అక్టోబర్ 21 నుంచి 28 వరకు సమ్మేటివ్ అసెస్మెంట్ 1 పరీక్షలు, డిసెంబర్ 12 లోపు ఫార్మేటివ్ అసెస్మెంట్ 3 పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. జనవరి 29, 2025 లోపు ఫార్మేటివ్ అసెస్మెంట్ 4 పరీక్షలను, వచ్చే ఏడాది ఏప్రిల్ 9 నుంచి 29 వరకు సమ్మేటివ్ అసెస్మెంట్ 2 పరీక్షలను(1 నుంచి 9 క్లాస్ లకు) నిర్వహించనున్నారు. పదో తరగతి విద్యార్థులు 2025 ఫిబ్రవరి 28లోపు ప్రీ ఫైనల్ నిర్వహించున్నారు. మార్చి, 2025లో పదో తరగతి ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు విద్యాశాఖ అకడమిక్ క్యాలెండర్ లో పేర్కొంది.

**మే 27న క్యాజువల్ లీవ్**

తెలంగాణలో మే 27వ తేదీన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఉప ఎన్నిక నేపథ్యంలో ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పరిధిలోని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు 27న సెలవు దినంగా (క్యాజువల్ లీవ్) ప్రకటించింది. ఈ మేరకు ప్రభుత్వానికి రాష్ట్రఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు అనుగుణంగా తెలంగాణ సర్కార్ ఉత్తర్వులు జారీ చేయనుంది.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బీంరెడ్డి తిరుపతిరెడ్డి

కోహెడ

సిద్దిపేట జిల్లా కోహెడ మండల్ చెంచల్ చెరువుపల్లి గ్రామంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీంరెడ్డి తిరుపతిరెడ్డి గారూ ఇటీవల మరణించిన ఉప్పరపల్లి రాజవీరు కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలు తెలుసుకున్నారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ అద్యక్షుడు తిమ్మాపురం సంపత్1 చెప్యాల రవి ఏళ్ళబోయిన రమేశ్ శ్రీకాంత్ అవుల మహేందర్ గౌరబోయినా రవీందర్ రజినీకాంత్ బట్టు యాదగిరి గుజ్జ నారాయణ కుడిమెల్లి శ్రీనివాస్ బట్టు యాదగిరి నారోజు గణేష్‌పాల్గొన్నారు



## ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థికే వికలాంగుల మద్దతు

ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్ //నల్లగొండ జిల్లా//నాగార్జున సాగర్ నియోజక వర్గం //



ఖమ్మం – వరంగల్ – నల్లగొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ధర్మ సమాజ్ పార్టీ బరిగెల దుర్గాప్రసాద్ మహారాజ్ కే వికలాంగుల యువజన సంఘం సంపూర్ణ ఓట్ల మద్దతు ఇస్తున్నామని వికలాంగుల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తలారి శంకర్ తెలిపారు. శనివారం నాడు హలియా పట్టణం లో ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ: బహుజన వికలాంగులంతా తమ ఓటుని బిజెపి,కాంగ్రెస్,బిఆర్ఎస్,ఎమ్మెల్సీ అభ్యర్థులకు పోరాపటున ఓటు వేయొద్దని పిలుపునిచ్చారు. వికలాంగుల ఆది ఆలోచించి నిర్ణయం తీసుకోని విజ్ఞులైన వికలాంగుల విద్యావంతులందంరికి విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు. ఈ అగ్ర కుల అభ్యర్థులకు ఓటు వేస్తే అది మన వికలాంగుల జాతులకే ప్రమాదం అందుకని ఎమ్మెల్సీ ఉప ఎన్నిక యుద్ధం లో అగ్రకుల రాజకీయల పై అణగారిన కులాల పక్షాన రాజకీయ సమరం చేస్తున్నా ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థికే బిసి, ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల విద్యావంతులంతా ఓటు వేయాలని తెలియజేశారు. అప్పుడు మాత్రమే చట్టసభలలో అణగారిన కులాల పాటు బీసీ,ఎస్సీ,ఎస్టీ, లు వికలాంగుల సమాజం యొక్క సమస్యలు పరిష్కారం అవుతాయిన్నారు అందుకే అంబేద్కర్ ఇచ్చిన ఓటును డిఎస్పీ అభ్యర్థి బరిగెల దుర్గాప్రసాద్ మహారాజ్ సీరియల్ 11 నంబర్ పై మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు.

## అప్పుల బాధతో మరణించిన బీరప్ప కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

వలిగొండ మే 25 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన సాక్షర భారత్ గ్రామ కోఆర్డినేటర్ బుగ్గ బీరప్ప అప్పుల బాధతో పంట పొలాలలో వేసే. మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మృతి చెందిన బుగ్గ బీరప్ప వికలాంగుడని ప్రభుత్వం ఆ కుటుంబం లో ఉన్న భార్య కుమారునికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆర్థికంగా 20 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలని సిపిఐఎం మండల కార్యదర్శి సిరిపంగి స్వామి ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పులిగిల్ల మాజీ సర్పంచ్ సిపిఐఎం సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి కళ్లెం సుదర్శన్ రెడ్డి మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి సిపిఎం శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి తదితరులు మాట్లాడుతూ మృతి చెందిన బీరప్పకు కనీసం గుంట భూమిలేదని ఎలాంటి ఆధారం లేని బీరప్ప కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు.. ఏవో మాధవరెడ్డి..



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

మండలంలో ఎరువుల దుకాణం డీలర్లు నకిలీ పత్తి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి కంచర్ల మాధవరెడ్డి అన్నారు శనివారం మండలంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు రైతులకు నాణ్యమైన విత్తనాలని అమ్మాలని సూచించారు రైతులు విత్తనాలు కొన్నప్పుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు త్వరలోనే రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తామని తెలిపారు మండలంలో ఎవరైనా లైసెన్స్ లేని వారు విత్తనాల అమ్మితే తనకు సమాచారం అందించాలని అన్నారు

## బీజేపీ అభ్యర్థికి మొదటి ప్రాదాన్యత ఓటువేసి గెలిపించాలి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

భారతీయ జనతాపార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్- ఖమ్మం -నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా శనివారం రోజున చౌటుప్పల్ లోని 9,10, 11,12,13 ,19 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్సీ ఓటర్లను కలుస్తూ బిజెపి అభ్యర్థి శ్రీ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్,కౌన్సిలర్ పోలోజుశ్రీధర్ బాబు,గుజ్జుల సురేందర్ రెడ్డి, ఉడుగు వెంకటేశంగౌడ్, గోశిక పురుషోత్తం,కడవేరు పాండు, బుడ్డాసురేష్,ఉప్కాగుల శ్రీశైలం,బడుగుకృష్ణ,పొడుగు శ్రీశైలం గజంఆనంద్, దండే సత్తిరెడ్డి,బొంగుపాండు,గోశిక నరహరి,చింతకింది సంపత్, గోషిక భావనరుషి,గోశిక ధనుంజయ,వరగంటి భానుప్రకాష్,బింగివంశీనాథ్, కొండేకోటేశ్వరి,డాకూరిగీత తదితరులు పాల్గొనడం జరిగినది.

## హనుమాన్ జయంతి కి ఆహ్వానం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ గ్రామంలో జూన్ 1 న హనుమాన్ జయంతి కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలోహనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో నిర్వహించబోయే హనుమాన్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేయం ప్రతాప్ ను ఆహ్వానించిన శ్రీ హనుమాన్ భక్తమండలి సభ్యులు. ఈ కార్యక్రమంలోశ్రీ హనుమాన్ భక్తమండలి సభ్యులు జిట్టా రామేశ్వర్ రెడ్డి, ఉల్ఫీ వెంకటేష్, ఊరడి మల్లికార్జున్, జిట్టా బల్వంత్ రెడ్డి అంజి తదితరులు పాల్గొన్నారు.

### సొంత ఖర్చులతో పూడికలు తీయించి పోచంపల్లి

## చెరువుని బాగు చేయిస్తున్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి...

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు...



గుర్రంపోడు మండలం,పోచంపల్లి గ్రామంలోని శేషలేటి వాగు నుండి మాధవరావు చెరువు వరకు నాలుగు కిలోమీటర్ల వరకు ఉన్న కాలువ ఓడిపోయింది గ్రామస్తులు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డికి చెరువు మరమ్మతులపై వివరించారు తక్షణమే స్పందించిన పాండురంగారెడ్డి పూడిక తీయడం , చెట్లను తొలగించి మంచి చెరువుగా రైతులకు ఉపయోగపడే విధంగా మరియు మత్స్యకార కుటుంబాలు చేపలు పెంచుట కొరకు సొంత ఖర్చులతో పూడికలు తీయించి చెరువుని బాగు చేయించారు తదనంతరం గ్రామ పెద్దలు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి గారిని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం పిట్టల గూడెం గ్రామంలో ఇద్దరు అనారోగ్యానికి గురి కావడంతో వారికి ఆర్థిక సాయం అందజేశారు

ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి,పూల సత్యనారాయణ,మరి పెద్ది పృథ్వీ రాజ్ రెడ్డి, మాజీ యంపిపి తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,తేలుకుట్ల కూర్మాల్ రెడ్డి,వెన్న భూపాల్ రెడ్డి,సోమ రాములు, గుండె బోయిన రాములు,మాచిన సత్తిరెడ్డి, ముదిరాజ్ సంఘం చైర్మన్ బైరు సైదులు, గజ్జల శివానంద రెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి, ఇస్రం లింగస్వామి,పొలోజు రమేష్ చారి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, గడ్డం సజ్జన్, తదితరులు పాల్గొన్నారు...

## పట్టభద్రులను మోసం చేసింది కేసీఆర్ ఫ్యామిలీ

కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- పట్టపగలు పట్టభద్రులను మోసం చేసింది మాజీ సీఎం కేసీఆర్ ఫ్యామిలీ అని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ఆరోపించారు. ఉద్యోగులకు ప్రతిబంధకంగా 327 జీవో, నిరుద్యోగుల ఉద్యోగ నియామకాలకు అడ్డుచెబుతూ 46 జీవో తెచ్చిన ఘనత మాజీ సీఎం కేసీఆర్?కే దక్కిందని ఎద్దేవా చేశారు.

జనగామలో దొంగ ఓట్ల ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్?రెడ్డి చరిత్రకెక్కారని విమర్శించారు. మొదటి ప్రాధాన్యత ఓటుతో తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరారు. 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేసిన బీజేపీ, ఫోన్ ట్యాపింగ్, భూకబ్జాలు, ప్రాజెక్టుల్లో అవినీతి, అక్రమాలకు పాల్పడిన బీఆర్?ఎస్?కు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. జూన్? 4 తర్వాత జాబ్ క్యాలెండర్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్?రెడ్డి తెలిపారన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ బిట్స్ పిలానీ.. పల్లీ బఠానీ అంటూ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నాడని, ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలో చదివే పిల్లలు పల్లీ బఠానీల్లా కనిపిస్తున్నారా..? అని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ మండిపడ్డారు. బీఆర్?ఎస్ దృష్టిలో పట్టభద్రులంతా పల్లీ బఠానీలేనా అని ప్రశ్నించారు. పదేండ్ల పాలనలో బీఆర్?ఎస్? పట్టభద్రులను మోసం చేసిందని, ఆ పార్టీకి ఓట్లు అడిగే అర్హతే లేదన్నారు. పట్టభద్రులెవరూ బీఆర్?ఎస్?ను దగ్గరకు రానిచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు.

## ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంపై ఘాటుగా స్పందించిన డాక్టర్ కోట రాంబాబు

ప్రజాగొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

బోనకల్ లోని జరిగిన బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ స్థాయి యం ఎల్ సి ఎన్నికల సన్నాహక సమావేశం కామెంట్స్ పై ఘాటుగా స్పందించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు గడిచిన పది సంవత్సరాల కాలంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ.

అధికారం వచ్చిన నాలుగు నెలల్లోనే అప్పుల రాష్ట్రం గా ఇచ్చిన ప్రభుత్వంలో అన్ని రకాల వనరులు సమకూర్చుకుంటూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ.

ఒక్క బస్సు పథకమే మీకు కనిపిస్తుంది. 500 రూపాయలకే గ్యాస్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్యం, 4.5 లక్షల గృహ నిర్మాణాలు మంజూరు, మరియు ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఆగస్టు లోని ఒకేసారి 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ. ఇవి అన్ని బీఆర్ఎస్ పార్టీ వారికి కనిపించడం లేదా....????

బిఆర్ఎస్ పాలనలో మీడియా మిత్రుల మీద దాడులు , వారి మీద బెదిరింపులు కేసులు దాడులు హత్యలు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పత్రిక స్వేచ్ఛ పరిడవిల్లుతుంది.

జర్నలిస్టులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన గృహాలు కట్టించి కాలనీలుగా నిర్మించి ఇస్తానని తానే స్వయంగా కుర్చీ వేసుకొని కూర్చుని ప్రత్యేక శ్రద్ధ తో తాను ఇచ్చిన హామీని నెరవేర్చుతాను అని అనేక పర్యాయాలు వేదిక మీద కెసిఆర్ అన్నారు. ఆరోజు ఆ హామీని నెరవేర్చితే ఈరోజు వారికి ఈ ఇబ్బందులు వుండేవా?.

మీరు ఇచ్చిన హామీలు అన్ని తప్పారు కాబట్టే ప్రజలు మీకు బుద్ధి చెప్పి ఇంట్లో కూర్చోబెడితే నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ ఏమి చెయ్యలేదు అని మాట్లాడుతుంటే ప్రజలు మిమ్మల్ని చూసి నవ్వుకుంటున్నారు. నిరుద్యోగ భృతి గురించి మాట్లాడే నైతిక అర్హత బిఆర్ఎస్



పార్టీకి లేదు. నిరుద్యోగ భృతి ఇస్తాం అని చెప్పి 10 సంవత్సరాల పాటు మోసం చేసిన పార్టీ టీఆర్ఎస్ పార్టీ. ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తాం అని చెప్పి మోసం చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ.

అసలు 46 జీవో తీసుకొచ్చి గ్రామీణ ప్రాంతాల్లో ఉండే నిరుద్యోగుల ఉసురు పోసుకుంది బీఆర్ఎస్ ప్రభుత్వం.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులకు కండకావరం తలకెక్కింది..

బీజేపీ నేత టాలీవుడ్ నటుడు కేతావత్ అభివన్ సర్దార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులకు కండకావరం తలకెక్కిందని అందువల్లే హిందూ దేవుళ్లను, రాముల వారి అక్షింతలు, ప్రసాదాలను అవమానించేలా మాట్లాడుతున్నారని బీజేపీ నేత టాలీవుడ్ నటుడు కేతావత్ అభివన్ సర్దార్ విరుచుకుపడ్డారు. హిందూ దేవుళ్లను అవమానిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ఎమ్మెల్సీ బై పోల్ లో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. శనివారం నల్గొండలో మాజీ మంత్రి ఈటల రాజేందర్ తో కలిసి మీడియాతో మాట్లాడిన ఆయన.. మత పరమైన రిజర్వేషన్లు ఇస్తే చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. తాము అన్ని వర్గాలను సమానంగా చూస్తే స్వాగతిస్తాం కానీ ఒక వర్గానికి కొమ్ముకాస్తే సహించేంది లేదన్నారు.

మైనార్టీ డిక్లరేషన్ చేసిన కాగ్రెస్ పార్టీకి 80 శాతం ఉన్న హిందువులంతా గుణపాఠం చెప్పాలన్నారు. మతపరమైన రిజర్వేషన్ ఇవ్వాలని చూస్తే అసెంబ్లీలో కొట్లాడేందుకు బీజేపీకి 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని అదే విధంగా శాసన మండలిలో కొట్లాడేందుకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఈవిషయంలో హిందువులంతా ఆలోచన చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలనే ఆలోచన మాకు లేదని ఆ మాట మేము ఎక్కడా అనలేదని బీజేపీ నేత టాలీవుడ్ నటుడు కేతావత్ అభివన్ సర్దార్ అన్నారు. ప్రభుత్వాన్ని పడగొట్టే అవకాశం కాంగ్రెస్ వారు ఎవరికి ఇవ్వరని వారిలో వారే ప్రభుత్వాన్ని కూలదోసుకుంటారని సెటైర్ వేశారు. లోక్ సభ ఎన్నికల ఫలితాల తర్వాత ఏ కాంగ్రెస్ నాయకుడిని రోడ్లపై ప్రజలు తిరగనిచ్చే పరిస్థితి లేదన్నారు. ఆరు గ్యారెంటీల సంగతి ఏంటో ప్రజలు నిలదీస్తారన్నారు.

**కాళేశ్వరం తర్వాత అదే అదిపెద్ద స్కామ్:**

తెలంగాణలో కాళేశ్వరం స్కామ్ తర్వాత అతి పెద్ద స్కామ్ పౌరసరఫరాల శాఖలోనే జరిగిందని ఈ శాఖలో జరిగిన అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీజేపీ నేత టాలీవుడ్ నటుడు కేతావత్ అభివన్ సర్దార్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాం నుంచే ఈ శాఖ అవినీతి ఆరోపణలకు అక్రమాలకు అడ్డగా మారిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కూడా అదే పరిస్థితి కొనసాగుతోందని ధ్వజమెత్తారు. రైతుల వద్ద ధాన్యం సేకరించి ఎఫ్.సీఐ కి అప్పగించేందుకు మధ్య వర్తిగా ఉండే ఈ శాఖ ఎందుకు నష్టాల్లో ఉందో ఇప్పటికీ అర్థం కావడం లేదన్నారు. కాళేశ్వరం విచారణ కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉందని.. పౌరసరఫరాల శాఖలో అవినీతిపై విచారణ కాళేశ్వరం వలే మిగిలిపోవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకనైనా పరిస్థితి మారుతుందనుకంటే అదే పరిస్థితి కొనసాగుతోందని ఫైర్ అయ్యారు.

రైస్ మిల్లర్ల అసోసియేషన్ లోని కొంత మంది నాయకులు అక్రమార్కులు ఉన్నారని వీరు ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ నాయకులకు లంచాలు ఇస్తూ మచ్చిక చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. రైసు మిల్లర్ల నుంచి గతంలో నాయకులకు ముడుపులు ముట్టాయని దీనిపై విచారణ చేసి నిగ్గు తేల్చారన్నారు. కేంద్రం బాయిల్డ్ రైస్ కొనుగోలు చేసేందుకు తాము సహకరించామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ కుటుంబం ఎలా అక్రమాలకు పాల్పడ్డారో అదే తరహాలో కాంగ్రెస్ నాయకులు వేల కోట్ల అక్రమాలు సంపాధించుకుని ఆ డబ్బులను ఢిల్లీకి పంపుతున్నారని ఆరోపించారు. ధాన్యాబండాగారంగా ఉన్న నల్గొండ ప్రాంతాన్ని కేసీఆర్ అనే మూర్ఖుడు ఎడారిగా మార్చాడని, కృష్ణజలాల విషయంలో కేసీఆర్ లాలూచీ పడ్డారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాలను సర్వనాశనం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో వెళ్తోందని అన్నారు. శాసన మండలిలో ప్రశ్నించే గొంతుక బీజేపీ అభ్యర్థి గజ్జుల ప్రేమేందర్ రెడ్డిని వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించాలన్నారు. కృష్ణా జలాల విషయంలో నల్గొండ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. 590 టీఎంసీల నీరు రావాల్సి ఉంటే... కేసీఆర్ 290 టీఎంసీలకే అంగీకరించారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అక్రమాలకు పాల్పడినట్లే కాంగ్రెస్ కూడా అవినీతికి పాల్పడుతోందని ఆరోపించారు. ముందు ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఇంత వరకు ఒక్కరైతు ఖాతాలో కూడా రూ.500 బోనస్ పడలేదని చెప్పారు.

# తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం మేధావి విద్యావంతులారా ఎమ్మెల్సీ గా తీన్మార్ మల్లన్న కు ఒక అవకాశం కల్పిద్దాం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నెక్కొండ మండల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ బండి శివకుమార్

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నెక్కొండ మండల కేంద్రంలో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

నెక్కొండ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ , ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ నల్లగొండ ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో భాగంగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ ఎన్నికల నెక్కొండ మండల ఇన్చార్జి ,బండి శివకుమార్, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్న చింతపండు నవీన్, సీరియల్ నెంబర్ 2 లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్సీ గా గెలిపించి మండలికి వెళ్లడానికి ఒక అవకాశాన్ని కల్పించాలన్నారు ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి బి ఆర్ ఎస్ పార్టీ అహంకారానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు అన్నారు గత ప్రభుత్వం చేసిన అరచాకాల పై ప్రజల పక్షాన గొంతెత్తిన మల్లన్నను ఎన్నో తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించి ఇబ్బందులు పెట్టినప్పటికీ తీన్మార్ మల్లన్న గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ అరాచక పాలన నుండి ప్రజలకు విముక్తి కల్పించడానికి ఎనలేని కృషిచేసిన మల్లన్న ను అత్యధిక మెజారిటీతో గెలిపించి శాసనమండలికి పంపించాలని పట్టభద్రులను కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మాజీ ఉపసర్పంచ్ కుసుమ చెన్నకేశవులు ,రావుల తిరుపతిరెడ్డి, రామారపు రాము, నేతుల సారంగపాణి ,రావుల నరసింహారెడ్డి, ఎండి అమీర్ ,ఎండి హమీద్ ,షేక్ యాకుబ్ పాషా, తాళ్లూరి తిరుపతి ,వద్దూరి కుమారస్వామి, బెజ్జంకి శ్రీనివాస్, తాళ్లపల్లి భాస్కర్ ,వద్దే సూర్యనారాయణ ,ఇటికాల సంజీవ, గంద్రకోట దిలీప్, రామారాపు గణేష్, తదితరులు పాల్గొన్నారు

## ధాతృత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాగి జావా పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:

నక్కల లింగారెడ్డి అనుముల మండలం

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ అనుముల మండలం హాలియా మున్సిపాలిటీలో దాతృత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 24 మే 2024 శుక్ర వారం రోజు రాగి జావా పంపిణీ చేయడం జరిగింది ఈ ఎండాకాలంలో నిర్వహిస్తున్న రాగి జావా పంపిణీ కార్యక్రమానికి రాగి జావ దాతగా వద్దే సతీష్ రెడ్డి దాతృత్వ ఫౌండేషన్ రాగి జావా పంపిణీ కార్యక్రమానికి వారు రాగి జావా దాతగా నిలిచి అందించినందుకు వారికి వారి కుటుంబానికి దాతృత ఫౌండేషన్ తరపున దాద్యాత ఫౌండేషన్ బృందం వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సొంత ఖర్చులతో పూడికలు తీయించి పోచంపల్లి చెరువుని

# బాగు చేయిస్తున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి





ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్ //నల్లగొండ జిల్లా //నాగార్జున సాగర్ నియోజక వర్గం//

నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం,గుర్రంపోడు మండలం,పోచంపల్లి గ్రామంలోని శేషలేటి వాగు నుండి మాధవరావు చెరువు వరకు నాలుగు కిలోమీటర్ల వరకు ఉన్న కాలువలో పూడిక తీయడం మరియు చెట్లను తొలగించి మంచి చెరువుగా రైతులకు ఉపయోగపడే విధంగా మరియు మత్స్యకార కుటుంబాలు చేపలు పెంచుట కొరకు సొంత ఖర్చులతో పూడికలు తీయించి చెరువుని బాగు చేయిస్తున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి తదనంతరం గ్రామ పెద్దలు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది

ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి,పూల సత్యనారాయణ,మరి పెద్ది పృథ్వీ రాజ్ రెడ్డి, మాజీ యంపిపి తిరుమలనాధ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,తేలుకుట్ల కూర్మాల్ రెడ్డి,వెన్న భూపాల్ రెడ్డి,సోమ రాములు, గుండె బోయిన రాములు,మాచిన సత్తిరెడ్డి, ముదిరాజ్ సంఘం చైర్మన్ బైరు సైదులు, గజ్జల శివానంద రెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి, ఇస్రం లింగస్వామి,పోలోజు రమేష్ చారి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, గడ్డం సజ్జన్ మరియు గ్రామ పెద్దలు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు...

## గోపరాజుపల్లి గౌడ సంఘం అధ్యక్షుడిగా పాలకూర్ల. మల్లేశం. నియామకం.

వలిగొండ.మే 25 ప్రజా గొంతుక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ మండలంలోని గోపరాజుపల్లి గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడిగా పాలకూర్ల మల్లేశంను. ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది శనివారం.. ఎన్నికల అధికారి కే దశరథ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు సమక్షంలో ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పాలకూర్ల.మల్లేశం మాట్లాడుతూ నా మీద నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు గౌడ సంఘం సభ్యులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞత తెలిపారు సంఘం అభివృద్ధి కోసం పనిచేస్తానని ఆయన అన్నారు.ఉపాధ్యక్షులుగా పాలకూర్ల. ఎల్లయ్య. కార్యదర్శిగా నలబోలు మచ్చ గిరి. కమిటీ సభ్యులు గాజుల రాజయ్య గాజుల మల్లయ్య గాజుల వెంకటేశం పాలకూర్ల. వెంకటేశం పాలకూర రాములు గుండు స్వామి.నీ ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గాజుల అంజయ్య. పాలకూర్ల. యాదయ్య పాలకూర అంజయ్య పాలకూర్ల. ఆనందం పాలకూర్ల. శీను .గాజుల వెంకటేశం .పాలకూరల రమేష్ .తదితరులు పాల్గొన్నారు

# తీన్మార్ మల్లన్నను గెలిపించండి సిపిఎం

ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//నాగార్జున సాగర్ నియోజక వర్గం//



వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సిపిఎం పార్టీ నిడమనూరు మండల కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నదని, వామపక్షాలు బలపరిచిన తీన్మార్ మల్లన్నకు బ్యాలెట్ లోని సీరియల్ నెంబర్ 2 లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను,మండల కార్యదర్శి కందుకూరు కోటేష్ లు కోరారు. శనివారం నిడమనూర్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉద్యోగ నియామకాలు లేక, నోటిఫికేషన్ వేయకుండా నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం ఆడుకుందని, నిరుద్యోగ భృతి చెల్లిస్తామని, కాలయాపన చేసి పబ్బం గడుపుకున్న గత ప్రభుత్వాన్ని అధికార నుంచి దించేసిన చరిత్ర పట్టభద్రులదే నని వారన్నారు. ప్రశ్నించిన వారి గొంతు నొక్కే ప్రయత్నం బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో నిరుద్యోగులకు న్యాయం జరగాలని వారు ఆకాంక్షించారు. నిరుద్యోగుల పక్షాన తమ గలాన్ని వినిపించే సత్తా గలిగిన తీన్మార్ మల్లన్నకు ఉందని, మాయమాటలతో, మరొకసారి మోసం చేయడానికి వస్తున్న బిజెపి, బి ఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి, మొదటి ప్రాధాన్యత ఓటు మల్లన్నకు వేసి గెలిపించాలని వారు కోరారు.అనంతరం నిడమనూరులో పట్టభద్రులను ఓట్లు అడుగుతూ తీన్మార్ మల్లన్న గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య,కుంచెం శేఖర్ ,తోటపల్లి బాల నారాయణ, వింజమూరు పుల్లయ్య, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని గెలిపించాలని ప్రచారం నిర్వహించిన బిజెపి నాయకులు



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నమ్మిన సిద్ధాంతం కోసం ఎత్తిన జెండా దించకుండా గత 45 ఏళ్ల పాటు ఒకే జెండా కిందా పనిచేస్తూ ఎం పి హెచ్ ఐ ఎల్ , ఎల్ ఎల్ బీ , చేసి సికీఎం కళాశాలలో నుండి అందరూ నక్సలిజం వైపు దారి మళ్లీ వెళుతుంటే, ఏబీవీపీ నాయకుడిగా కళాశాల నుంచి విద్యార్థి నాయకుడిగా జీవన ప్రస్థానం మొదలై అంచలంచెలుగా ఎదుగుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎదిగిన గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని, ఎమ్మెల్సీ అభ్యర్థి సీరియల్ నెంబర్ 1 మొదటి ప్రాధాన్యతను ఓటు వేయవలసిందిగా నెక్కొండ మండల పట్ట బద్రులను అభ్యర్థించారు , కష్టాలు వచ్చినా ,కన్నీళ్లు వచ్చిన ఒకే జెండా కింద 45 ఏండ్లు ఉండడం అంత మామూలు విషయం కాదు, దయచేసి పట్టభద్రుల మహాశయులారా ఒక్కసారి ఆలోచన చేయండి ప్రేమేందర్ రెడ్డిని గెలిపించండి

## వానకాలం సాగుకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో

# ఉంచాల్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి అచ్చంపేట :-



వాన కాలంలో సాగుకు విత్తనాలు ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. శనివారం పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం మండల కార్యదర్శిల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు హాజరై మాట్లాడారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని నకిలీ విత్తనాలను అరికట్టాలని ప్రభుత్వానికి అయన సూచించారు. రాష్ట్రంలో ఏటా నాలుగు,ఐదులక్షల ఎకరాలలో పంటలు దెబ్బతింటున్నాయి అన్నారు.నకిలీ విత్తనాల చట్టం లేక పోవడంతో రైతులు నష్టపోతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. రైతులందరికీ రుణాలు అందజేయాలని కోరారు. వ్యవసాయ శాఖ శాస్త్రీయంగా వ్యవసాయ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలి.అప్పుడే రైతులకు దిగుబడి పెరుగుతుందని ఆయన అన్నారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశ్యనాయక్, అచ్చంపేట మండల కార్యదర్శి మల్లేష్, బల్మూర్ మండల కార్యదర్శి శంకర్ నాయక్, ఉప్పునుంతల మండల కార్యదర్శి చింతల నాగరాజు,పార్టీ నాయకులు గుండె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులు అర్పించి ఆర్థిక సహాయం చేసిన నందికొండ మున్సిపాలిటీ చైర్పర్సన్

ప్రజా గొంతుక ప్రతినిధి/ షేక్ షాకీర్ /నల్లగొండ జిల్లా/





నాగార్జున సాగర్ నియోజక వర్గం /నందికొండ మున్సిపాలిటీ /నల్గొండ జిల్లానాగార్జునసాగర్ నియోజకవర్గం

నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీ లోని7వ వార్డు మహిళ అనారోగ్య సమస్యతో మరణించిన విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి, పార్థివ దేహానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆర్థిక సహాయం10000/- ఇవ్వడం జరిగింది నందికొండ మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ 10వ వార్డు కౌన్సిలర్ తిరుమల కొండ మోహన్ రావు పాల్గొనడం జరిగింది.

## పార్థివ దేహాన్ని సందర్శించి,నివాళులు అర్పించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ



ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్ //నల్లగొండ

జిల్లా//నాగార్జున సాగర్ నియోజక వర్గం//హాలియా//

నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గం.తిరుమలగిరి(సాగర్) మండలం,యల్లపూరం తండాలో తండా వాస్తవ్యులు.మాజీ యం.పి.టి.సి కుర్ర దేవు నాయక్ యొక్క మామ రమావత్ దిప్లా నాయక్ ఉదయం గుండెపోటుతో మరణించారు.వారి నివాసంలో వారి పార్థీవ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన. నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి

ధిప్లా నాయక్ మృతి బాధాకరం అని,వారి మరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఎమ్మెల్సీ తో పాటు.మాజీ ఎంపీపీ అల్లి పెద్ది రాజు యాదవ్,మాజీ బి.ఆర్.యస్ పార్టీ మండల అధ్యక్షులు బి.వి రమణ రాజు,తాజా మాజీ సర్పంచ్ భిచ్చా నాయక్,భిమ్లు నాయక్,లాలు నాయక్,బాలు నాయక్,తావు నాయక్,మంజి,సర్మన్ నాయక్,రాజు,శంకర్,రఘు,తండా పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## కిమ్స్ గ్రూప్ ప్రతినిధులతో రావుల శేషగిరి



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ లో కిమ్స్ గ్రూప్ కి సంబంధించిన స్కిల్ ట్రైర్ కోర్సెస్ ప్రతినిధుల తో బీజేపీ నాయకుడు కార్పొరేటర్ రావుల శేషగిరి రావు తో పాటు డివిజన్ బిజెపి అధ్యక్షుడు సాయి నేత, రచ్చ చక్రధర్, మురళీకృష్ణ, జగదీశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న ను భారీ మేజార్టీతో గెలిపించాలి



-తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం

ఖమ్మం-నల్గోండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిజేఎస్ సిపిఎం సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మేజార్టీతో గెలిపించాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యధర్శి గోపగాని శంకర్రావు పిలుపునిచ్చారు.శనివారం ఖమ్మంలో ఆయన మీడీయాతో మాట్లాడుతూ ప్రశ్నించే గోంతుకగా కేసిఆర్ నియంత ప్రభుత్వం పై పోరాడిన తీన్మార్ ను శాసన మండలి కి పంపించి తెలంగాణ నిరుధ్యోగుల పట్టభద్రుల తరపునా మాట్లాడే అవకాశం ఇవ్వాలని తెలిపారు.తెలంగాణ జన సమితి శ్రేణులు తీన్మార్ మల్లన్న ను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ నాయకులు బెల్లంకొండ నాగేశ్వరరావు యువజన నాయకులు భట్టు రాజేందర్ నాయక్ ఖమ్మం నగర నాయకులు డేవిడ్ తదితరులు పాల్గోన్నారు.

## హనుమాన్ మాలదారులకు అన్నప్రసాదం



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే , కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ కుమారుడు కూన కృష్ణా గౌడ్ హనుమాన్ మాలధారణ చేసిన సందర్భంగా శనివారం గాజులరామారం లోని హనుమాన్ ఆలయంలో కూన కృష్ణా గౌడ్ స్వామి ఆధ్వర్యంలో హనుమాన్ పూజను నిర్వహించి హనుమాన్ మాల ధరించిన స్వాములకు భక్తులకి అన్న ప్రసాదాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ , కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ , కూన జై కుమార్ గౌడ్ లు వారి కుటుంబ సభ్యులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి స్వాములకు అన్న ప్రసాదాన్ని అందించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.అంజనీ పుత్రుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారన్నారు.

# ఆ పురుగులొచ్చాయంటే వర్షాలకు కరవు లేనట్టే

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

మొన్నటివరకు భానుడు తన ప్రతాపం చూపించాడు. వేసవి తాపంతో ప్రజలు అల్లాడిపోయారు. మొన్నటి నుంచే వర్షాలు కురవడం మొదలైంది.ఇక తాజాగా బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో వాతావరణం చల్లచల్లగా మారుతోంది. ఇలాంటి సమయంలోనే ప్రకృతి తన అందాలను మనుషులకు పరిచయం చేస్తుంది. అందులో ఒకటి ఆరుద్ర పురుగులు. ఈ పేరు చెపితే మీలో చాలా మందికి తెలియకపోవచ్చు. కానీ, మనం చదువుకునే రోజుల్లో స్కూళ్లకి వెళ్లే సమయంలో ఇలాంటి పురుగులు ఎక్కువగా కనిపించేవి. ఎర్రని ఎరుపుతో ఒళ్లంతా ఒత్తుగా సింధూరం పూసుకున్నట్టు కనబడే మెత్తని మేను కలిగిన పురుగు ఆరుద్ర పురుగు. ఇవి చూడ్డానికి చిటికెన వేలు గోరంతే ఉంటాయి. వీటిని కొన్ని ప్రాంతాల్లో 'కుంకుమ పురుగులు' అని కూడా అంటారు. వర్షాకాలం ప్రారంభమయ్యే సమయాన్ని ఆరుద్ర కార్తె అంటారు. ఆరుద్ర కార్తె మొదలవగానే రైతులు వ్యవసాయ పనులు ప్రారంభిస్తారు. ఈ కార్తెలో మొక్కలపైన, తడిసిన నేలపైన ఈ పురుగులు కనబడతాయి. అందుకే ఈ పురుగులకు ఆరుద్ర పురుగులు అనే పేరు వచ్చింది. కానీ ఇవి ప్రస్తుతం అంతరించే పరిస్థితి ఏర్పడింది. ఇవి సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే కనిపిస్తూ ఉంటాయి. వర్షాలు మొదలవుతున్న ఇలాంటి తరుణంలో తాజాగా నిన్న పంట పొలాల్లో ఈ పురుగులు కనిపించాయి. దీంతో స్థానిక ప్రజలు వీటిని నేలపై నుంచి ఏరుకుంటూ అరచేతిలో ఉంచుకుని సంబరపడ్డారు. ఇవి చూడటానికి ఎంతో అందంగా కనిపిస్తున్నాయి. దీంతో




చిన్నపిల్లలు వాటిని చూస్తూ ఆడుకోవడం మొదలుపెట్టారు. ఈ పురుగుల జీవితకాలం కూడా చాలా తక్కువే.

# వివాహ దినోత్సవం సందర్భంగా పండ్లు పంపిణీ...





-మిత్రుడి వివాహ దినోత్సవం సందర్భంగా , పలు సేవా కార్యక్రమాలు చేసిన బొడ్డు ప్రవీణ్

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

ఉపాధ్యాయులు ,శ్రేయోభిలాషి మాదూరి వెంకటేష్ రోజా దంపతులు వివాహ దినోత్సవ సందర్భంగా , వారి ఆప్యాయత మిత్రుడు బొడ్డు ప్రవీణ్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో రాజరాజేశ్వరి వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేసి ,పండ్లు పంపిణీ చేశారు. అనంతరం జనగామ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్డు పండ్లు , అందజేశారు చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి వివాహ దినోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ ఆ దేవుడు ఆశీస్సులు ఈ దంపతులకు ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు ఈ వృద్ధులు పలువురు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేసిన బొడ్డు ప్రవీణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వగలబోయిన శ్రీకాంత్ గౌడ్, చివుల లక్ష్మణ్ , శివరాత్రి రాజు తదితరులు



పాల్గొన్నారు

## రోడ్డు నిర్మాణ పనుల పర్యవేక్షణ



-కార్పొరేటర్ రావుల శేషగిరి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

గాజులరామారం డివిజన్లోని చంద్రగిరి నగర్ లో శనివారం బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి అక్కడ జరుగుతున్న రోడ్ నిర్మాణ పనులను స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్ పాటిల్, డివిజన్ యువమోర్చా అధ్యక్షులు నవీన్ బస్తి వాసులు పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెన్న ఈశ్వరప్పకు సేవా రత్న అవార్డు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా భాజాపా ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్పకు సేవా రత్న అవార్డు లభించింది. ఈ సందర్భంగా బెంగళూరులో జరిగిన కార్యక్రమంలో మదర్ తెరిసా యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు.

వైస్ ఛాన్సలర్,ప్రొఫెసర్ డాక్టర్ విజయ సరస్వతి,మదర్ తెరిసా యూనివర్సిటీ డీన్ మరియు సీఈఓ డాక్టర్ జాన్ ఎం స్ట్రోమ్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు.గత 20 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో లయన్స్ క్లబ్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించినందుకు గుర్తింపుగా ఈ అవార్డు లభించిందని సేవా రత్న అవార్డు గ్రహీత వెన్న ఈశ్వరప్ప భాజాపా ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలిపారు.

## తలసేమియా వ్యాధిగ్రస్తుల కొరకు సర్వారం లో 53 మంది రక్తదానం




ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం

సర్వారం గ్రామంలో శనివారంసంకల్ప స్వచ్ఛంద సేవ సంస్థ ఖమ్మం ఆధ్వర్యం లో తలసేమియా వ్యాధిగ్రస్తుల కొరకుఉచిత మెగా రక్త శిబిరం ఏర్పాటు చేశారు ఈ మెగా ఉచిత రక్త శిబిరం లో గ్రామంలోని యువత ప్రజలు ముందుకు వచ్చి 53 మంది రక్తం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మాట్లాడుతూ తల సేమియా వ్యాధిగ్రస్తులకు సహాయం అందించిన సర్వారం యువతకు గ్రామ ప్రజలకు ప్రశంసా పత్రాలు అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు

## ప్రశ్నించే గొంతుక మల్లన్నను

# ఎమ్మెల్సీగా భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

/ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్

ప్రజా గొంతుక్ష న్యూస్/చౌటుప్పల్

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్ మాట్లాడుతు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను అత్యదిక మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో ఊదరి శ్రీనివాస్ మాట్లాడుతూగత పది సంవత్సరాల కాలంగా నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలు అమలు కోసం, ప్రశ్నించే గొంతుకగా రాజీ పడకుండా,భయపడకుండా, కేసులకు సైతం భయపడకుండా జైళ్ళ పాలై ప్రజా గొంతుకగా నిలిచిన తీన్మార్ మల్లన్నను గెలిపించాల్సిన బాధ్యత పట్టభద్రుల పైన ఉందన్నారు. ఎన్నికలకు ముందే తన పేరుతో తన భార్య పేరుతో ఉన్న ఆస్తులన్నీ ప్రభుత్వ పరం చేసి దేశంలోనే ఆదర్శంగా నిలిచాడని, అతని ఆదర్శానికి బహుమతిగా ప్రతి



పట్టభద్రుడు తీన్మార్ మల్లన్నకు పట్టం కట్టాలని, గతంలో ఎవరైనా ఎన్నికల్లో పోటీ చేసే ముందు తమ ఆస్తులను ప్రభుత్వ పరం చేసిన చరిత్ర ఉన్నదా అని ఆయన ప్రశ్నించారు.ప్రజల పక్షాన ముఖ్యంగా యువతరం పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం తాపత్రయపడిన ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్న అని అలాంటి వ్యక్తి శాసనమండలిలో ఉంటే ప్రధానంగా నిరుద్యోగ సమస్యపై తన గళం విప్పుతాడని అట్టడుగు వర్గాల ప్రజల కోసం, ముఖ్యంగా రైతాంగం వ్యవసాయ కూలీలు మహిళలు యువజన సమస్యల పైన ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి లాగా ఉండే అవకాశం ఉన్నందున అధికార పార్టీ తరఫున నిలబడుతున్నందున ప్రభుత్వ నేతలతో మాట్లాడి ఆయా ప్రాంత సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే అవకాశం ఉన్నందున ప్రతి పట్టభద్రుడు లోతుగా ఆలోచన చేసి ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు (1) వేసి తీన్మార్ మల్లన్నను పట్టభద్రుల ఎమ్మెల్సీగా భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు కోరారు.

## ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించుకుందాం

/మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

ఉమ్మడి వరంగల్,ఖమ్మం, నల్గొండ పట్టబద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి ఎమ్మెల్సీ పట్టభద్రులను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి, గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలు ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజల మన్ననలను పొంది రాష్ట్రవ్యాప్తంగా అందరికీ సుచరిచితుడైన తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఖమ్మం, నల్లగొండ, వరంగల్ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా అధిష్టానం నియమించడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. దీనిలో భాగంగానే ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్లు అందరూ తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గం ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రుల ఓటర్లను గుర్తించి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్సీ ఓటు వేసే విధంగా సహకరించాలని దిశా నిర్దేశం చేశారు. తీన్మార్ మల్లన్న సామాన్య ప్రజలను, విద్యార్థులను అన్ని విధాలుగా ఆదుకున్న ప్రజా సేవకుడు అని కొనియాడారు. తనకున్న యావదాస్తిని సైతం ప్రభుత్వంకు ఇచ్చిన ఏకైక నాయకుడు మల్లన్న మాత్రమే అని అన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుర్రం రణధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు





మరియా సదన్ వృద్ధ ఆశ్రమంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు బిస్కెట్స్ ఆహారం పంపిణీ

ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుర్రం రణధీర్ రెడ్డి జన్మదినని పురస్కరించుకొని శనివారం శంషాబాద్ మండలం పెద్ద తూప్రా గ్రామంలో మరియా సదన్ వృద్ధ ఆశ్రమంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు బిస్కెట్స్ ఆహారం పంపిణీ చేయడం జరిగింది అనంతరం కేకు కట్ చేసి గుర్రం రణధీర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అనునిత్యం ప్రజల్లో ఉంటూ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతో ప్రేమ అభిమానాలు పొందారని ఇలాగే మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేపడుతూ అత్యున్నతమైన స్థాయికి చేరుకోవాలని వారు అన్నారు ఆయనకు శు భాకాంక్షలు తెలియజేసిన వారిలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ నజురుద్దీన్, గుంటి ప్రవీణ్ కుమార్, పల్సన్, సంజీవరెడ్డి, రాఘవేందర్,ప్రశాంత్, మధు.శ్రీనివాస్ యాదవ్,గణేష్ నాయక్, చిరంజీవి గౌడ్, ఖజా పాషా, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా దుర్గమ్మ పండుగ బోనాలు



ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో దుర్గమ్మ పండుగ సందర్భంగా గ్రామంలో డప్పు చప్పుల తోటి దుర్గమ్మ తల్లికి మహిళలు ఘనంగా బోనాలు నిర్వహించారు, ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ నవ్య నర్సిరెడ్డి, లు మాట్లాడుతూ లక్ష్మాపూర్ గ్రామ ప్రజలను దుర్గమ్మ తల్లి ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో పాడిపంటలను సల్లంగా ఉండాలని దీవించాలని కోరారు ఈ కార్యక్రమంలో. ఈ కార్యక్రమంలో పిడుగు మహేష్, శివరాత్రి సిద్ధులు, తదితరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పలు కార్యక్రమాలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు





డా.కోట రాంబాబు.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర మండలం ఆత్కూరు గ్రామంలో పల్లెపోగు బుల్లియ్య, సుకన్య దంపతుల కుమారులు పంచెలు వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.

బోనకల్ మండలం కలకోట గ్రామంలో ఎంపిటిసి యంగల మార్తమ్మ భర్త కనకయ్య తండ్రి ఇటీవలే అకాల మరణం పొందగా వారి దశధిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు, కర్నాటి రామారావు, కూరపాటి సునీల్, రవీంద్ర, రాజేంద్ర, అమరయ్య, సత్యానందం, లాజరు, నాగయ్య, వీరయ్య, కిషోర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జెడి లక్ష్మీనారాయణ వాక్యాలను వెనక్కి తీసుకోవాలి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

భువనగిరి మే 25 ప్రజా గొంతుక ప్రతినిధి



విభజన హామీ ప్రకారం హైదరాబాదు 10 సంవత్సరాల పాటు ఉమ్మడి రాజధానిగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భాగంగా ఏర్పాటు చేయడం జరిగింది జూన్ రెండుతో పది సంవత్సరాలు ఉమ్మడి రాజధాని గడువు ముగించనుండడంతో. మరో 10 సంవత్సరాల పాటు ఉమ్మడి రాజధానిగా ఉంచాలని జై భారత్ పార్టీ చీఫ్ సి.బి.ఐ మాజీ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ ట్విట్టర్ ద్వారా రాష్ట్రపతికి విజ్ఞప్తి చేయడం వెంటనే ఆ వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఒక ప్రకటనలో తీవ్రంగా హెచ్చరించారు అదే జరిగితే తెలంగాణలో మరో ఉద్యమం రాక తప్పదని ఆయన అన్నారు తాము చెప్పినట్లుగానే హైదరాబాద్ మీద అనేక కుట్రలు జరుగుతున్నాయని అవి చెల్లవని జరగయని ఆయన అన్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జూన్ రెండుతో విభజన హామీ ముగించనుండడంతో హైదరాబాదులోఏపీకి కేటాయించిన భవనాలను వెంటనే స్వాధీనం చేసుకోవాలని ఆయన అన్నారు

## "మల్లన్న" కు ఓటు వేయటం ద్వారా విద్యావంతుల సమస్యలకు పరిష్కారం



యంగల అమరయ్య.

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

పట్టభద్రుల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేస్తే మేధావులైన మానవ వనరులను రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం చేసి వారి సమస్యలను పెద్దల సభలో ప్రస్తావించి పరిష్కారం చేయగలరని జిల్లా దళిత మేధావుల ఫోరం కౌన్సిల్ భాద్యులు యంగల అమరయ్య శనివారం పత్రికా ప్రకటనలో తెలియచేసారు,గత తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం ఉన్నత చదువులు చదివిన 35 సంవత్సరంలు దాటిన నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడిందని, తద్వారా వయోపరిమితి దాటి ప్రస్తుత ఉద్యోగ నోటిఫికెషన్స్ లకు అనర్హులయ్యారన్నారు,తెలంగాణ సెంటిమెంట్ ను అడ్డం పెట్టుకొని తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ను చిన్నా భిన్నం చేశారని,దీర్ఘ కాలికంగా కట్టే ప్రాజెక్టులను స్వల్ప కాలంలో కట్టి కాళేశ్వరం కుంగి పోవడానికి కారకులయ్యారని కాగ్ నివేదికలను సహితం పెడచెవిన పెట్టారని, ఆర్థిక దోపిడికి పాల్పడ్డారని గుర్తు చేశారు,ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయటం ద్వారా చట్ట సభలలో విద్యావంతుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు.

## డబ్బులు ఇవ్వలేదని యువకుడి ఆత్మహత్య

మనోహరాబాద్ 25మే(ప్రజా గొంతుక)




డబ్బులు ఇవ్వకపోవడంతో క్షణికావేశంలో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ గ్రామంలో చోటుచేసుకుంది.దోమకొండ సిద్ధిరామాగౌడ్ తన భార్య ఇద్దరు పిల్లలతో కలసి బతుకుదెరువు కోసం 20 సంవత్సరాల క్రితం కాళ్ళకల్ గ్రామానికి వచ్చి జీవనం కొనసాగిస్తున్నాడు.ఈ నెల 21న వారి చిన్న కుమారుడు సాయికుమార్ గౌడ్(23) రాత్రి సుమారు 11 గంటలకు మద్యం మత్తులో ఇంటికి వచ్చి డబ్బులు కావాలని తల్లిని అడిగాడు,అప్పటికే బాగా తాగి ఉండడంతో తల్లి వారించింది.వినకపోవడంతో డబ్బులు తెచ్చేలోపు అతను తన బట్టలను బ్యాగులో పెట్టుకొని బయటకు వెళ్లబోతుండగా తల్లి అడ్డుపడినప్పటికి కోపంతో బయటకు వెళ్ళిపోయాడు.ఎక్కడికైనా వెళ్లి ఉండవచ్చని వారు అనుకున్నారు.శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో గ్రామస్తుడు ద్వారా రాఘవేంద్ర హెూటల్ వెనక ఉన్న కుంటలో సాయికుమార్ చనిపోయి నీళ్ళపై అతని మృత దేహం తేలుతున్నదని అతని తల్లికి సమాచారం రావడంతో,అక్కడకు వెళ్లి చూడగా అతను చనిపోయి ఉన్నాడు.మృత దేహాన్ని తూప్రాన్ లోని ప్రభుత్వ మార్చురీకి తరలించారు.అతని తల్లి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## విత్తనాల కొనుగోళ్ళలో జాగ్రత్తలు తీసుకోండి.




మనోహరాబాద్ 25మే(ప్రజా గొంతుక)

విత్తన కొనుగోళ్లలో జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని ధర్మరాజు పల్లి,కొనాయిపల్లి,చెట్ల గౌరారం,వెంకటాపూర్ అగ్రహారం గ్రామాలలో పర్యటించిన వారు వానాకాలం పంటల ముందస్తు జాగ్రత్తలు,విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన తగు చర్యల గురించి రైతులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.పలు విత్తన కంపెనీలు డీలర్లకు ఆఫర్లు ప్రకటిస్తాయని,ఆ ఆఫర్ల కోసం డీలర్లు రైతులకు విత్తనాలను అంటగడుతున్నారని,వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు.వ్యవసాయ శాఖ వారిచే గుర్తింపు పొందిన దుకాణాల నుంచి మాత్రమే నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు.విత్తనాల పట్ల రైతులు అవగాహన కలిగి ఉండాలని,కొన్న ప్యాకెట్లలో ఉన్న విత్తనాలు ఎంత శాతం మొలకెత్తుతాయో చూసుకోవాలన్నారు.కొనుగోలు చేసిన విత్తనాల ప్యాకెట్లను వాటి రసీదులను పంటకాలం పూర్తయ్యేంత వరకు భద్రపరుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సచిన్,నరేందర్,పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ...

ప్రజా గొంతుక పెద్దపెల్లి :



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శనివారం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతిగృహం లో గల ఎస్సీ స్టడీ సర్కిల్ ను పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ సందర్శించి, విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది.

ఇట్టి సందర్శనలో జిల్లా ఎస్సి డెవలప్మెంట్ ఆఫీసర్ నాగలైశ్వర్ తదితరులు హాజరైనారు.

## ఎస్సీ గురుకులాల్లో జూనియర్ ఇంటర్ సీట్లకు దరఖాస్తు గడువు...

– జిల్లా సమన్వయ అధికారి జే.జే.థెరిస్సా

ప్రజా గొంతుక పెద్దపల్లి :



మే 31 లోపు ఎస్సీ గురుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి మిగిలిపోయిన జూనియర్ ఇంటర్ సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ గురుకుల సొసైటీ జిల్లా సమన్వయ అధికారి జే.జే.థెరిస్సా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

2024-25 విద్యా సంవత్సరానికి నాన్-సిఓఈ కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరములో మిగిలిపోయిన సీట్లభర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, 2023-24 లో పదవ తరగతి ఉతీర్ణులైన విద్యార్థులు మే 31 లోపు గురుకుల సొసైటీ వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి, సిఈసి, హెచ్ఈసి, ఒకేషనల్ కోర్సులలో సీట్లు ఉన్నాయని, ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు రుసుము వంద రూపాయలు ఆన్ లైన్ లో చెల్లించి తమ దరఖాస్తులను మే 31 లోపు సమర్పించాలని ఎస్సీ గురుకుల సొసైటీ జిల్లా సమన్వయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షకు (512) మంది, రెండవ సంవత్సరం పరీక్షకు (187) మంది హాజరు

– ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

జిల్లాలో ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షలు రెండవ రోజు శనివారం ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు.

రెండవ రోజు ఆంగ్ల భాష పరీక్ష జరిగిందని, ఉదయం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షకు (557) మంది హాజరు కావాల్సి ఉండగా, (512)మంది హాజరు కాగా,(45) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, అలాగే మధ్యాహ్నం జరిగిన ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షకు (197) మంది హాజరు కావాల్సి ఉండగా, (187) మంది హాజరు కాగా, (10) మంది గైర్హాజరు అయ్యారని, రెండవ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## విత్తన కొనుగోలుపై రైతులకు అవగాహన నిర్వహించిన...



– ఏఈఓ వి. కిరణ్ కుమార్

ఓదెల మండలంలో

వానాకాలం పంటల సాగులో విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని పొత్కపల్లి ఏఈఓ వి. కిరణ్ కుమార్ తెలిపారు. శనివారం ఓదెల మండలం జీలకుంట గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని, లైసెన్స్ ఉన్న డీలర్ వద్ద మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. పంట దిగుబడి వచ్చే వరకు, పంట కాలం పూర్తయ్యే వరకు రసీదు జాగ్రత్తగా భద్రపరచుకోవాలన్నారు. రసీదులో విత్తన కంపెనీ పేరు, రకం, బ్యాచ్ నెంబర్ ,లాట్ నెంబర్, రేటు ఉండాలన్నారు. ప్యాకెట్ మీద తయారీ తేదీ, కాలం ముగిసిన తేదీ చూసుకోవాలన్నారు.

## కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు



ఎస్సై చంద్రశేఖర్ మరియు వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్/మంథని/మే 25

కమాన్ పూర్ వ్యవసాయ ఎరువుల దుకాణదారులు కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని కమాన్పూర్ ఎస్సై మామిడాల చంద్రశేఖర్ వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ అన్నారు కమాన్పూర్ పోలీస్ స్టేషన్లో ఎరువుల దుకాణాల యజమానులచే సమావేశాన్ని నిర్వహించారు వ్యవసాయ శాఖ మరియు పోలీస్ శాఖ వారు సంయుక్తంగా (విత్తనాల చట్టం) పై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ రాబోయే వాన కాలంలో నకిలీ విత్తనాల అమ్మకం కట్టడి చేయుట విత్తన లావాదేవీలు క్రయ విక్రయాలు పై పాటించాల్సిన నియమ నిబంధనలు సూచనలు వివరించారు పంటల సాగులో అధిక దిగుబడి సాధించాలంటే నాణ్యమైన విత్తనాలు ఎరువులు మందులను ఎంచుకోవడం ఎంతో కీలకం ఆయా భౌగోళిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సమీప వ్యవసాయ పరిశోధన స్థానాన్ని కృషి విజ్ఞాన కేంద్రాన్ని లేదా వ్యవసాయ అధికారులను సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకొని కొనుగోలు చేస్తే మంచి ఫలితాలు ఉంటాయి అన్నారు అదికృత విత్తన డీలర్ల వద్దనే విత్తనాలు ఎరువులు మందులు కొనుగోలు చేయడం ఉత్తమం ఇలా కొనడం ద్వారా పంట నష్టం జరిగినప్పుడు రైతులు వ్యవసాయ ఉన్నతాధికారులను సంప్రదించి నష్టపరిహారం పొందవచ్చు అని తెలియజేశారు

# రాత్రి.తాళం వేసిన ఇల్లే టార్గెట్ అరెస్ట్ అయిన దొంగల ముఠా






రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాసులు ఐపీఎస్ బంగారం ఆభరణాలు,వెండి ఆభరణాలు, బైక్ ఎల్ఈడి టీవీ హెూమ్ థియేటర్, గిటార్ వీటి మొత్తం విలువ...11,72,000 స్వాధీనం

ప్రజా గొంతుక న్యూస్.మంచిర్యాల జోన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుల అరెస్ట్ కు సంబందించి వివరాలు మంచిర్యాల పట్టణ కేంద్రం లోని ఎం.కన్వెషన్ హల్ లో పత్రికా సమావేశంలో రామగుండము పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్, ఐపిఎస్., మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు.

నిందితుల వివరములు

పాగిడి కార్తీక్ తండ్రి విలాస్, వయస్సు: 19సం,,లు కులం: నేతకాని, నివాసం: సిసిసి ప్రశాంత్ నగర్, తాటికొండ స్వామి చరణ్ రమేష్, వయస్సు: 19 సం,,లు, కులం: మాదిగ, నివాసం: గాంధీ నగర్, మంచిర్యాల

పుప్పాల రాహుల్ తండ్రి సత్యనారాయణ, వయస్సు: 19 సం,,లు, కులం: మున్నూరు కాపు, నివాసం: లక్ష్మీపురం గ్రామం, బెల్లంపల్లి మండలం

గన్నారం మధుకర్ తండ్రి రమేష్, వయస్సు: 20 సం,,లు, కులం: చాకలి, నివాసం: సుందరయ్య కాలనీ, నస్పూర్

కుర్సింగ ఈశ్వర్, త: భీమ్రావు, వ: 20 సం. లు, కు: పార్ధన్, వృ: విద్యార్థి, ని: 1-178, రేగులగూడెం, కోమటిచేను, కాసిపేటమండలం, ప్రస్తుతనివాసం: తిర్యానమండలం, ఆసిఫాబాద్ జిల్లా మడావి రాము తండ్రి మడావి పైకు, వయస్సు: 22 సంవత్సరాలు, కులం: ఎస్టి పర్దాన్, ఆటోడ్రైవర్ 1-5తిర్యాణి, ఆసిఫాబాద్ జిల్లా.వెద్మ ప్రవీణ్ తండ్రి భగవంతరావు, వయస్సు:22 తిర్యానిమండలం కన్నెపల్లి పట్టుకున్నారు

మంచిర్యాల, హాజీపూర్, సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిందితులు మోటర్ సైకిల్ లతో పగటిపూట తాళం వేసి ఉన్న ఇళ్లను గమనిస్తూ రాత్రిపూట, ఇనుప రాడ్లతో ఇంటి తాళలను పగుల గొట్టి దొంగతనాలు చేస్తూ తాను చేసిన దొంగ సొత్తును మధుకర్ అనే నేరస్తుని ద్వారా అమ్మి వచ్చిన మొత్తం డబ్బులను పంచుకొని వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవారు. ఇలా దొంగతనం చేసిన దొంగసొత్తును కరీంనగర్ వెళ్ళి అమ్ముటకు అందరూ కలిసి గాంధీనగర్ లోని తాటికొండ స్వామిశరణ్ మున్నా ఇంటి వద్ద వున్నారన్న సమాచారం తో వెళ్ళి నిదితులను పట్టుకొని విచారించగ వారు చేసిన దొంగతములను ఒప్పుకున్నారు.

### రామకృష్ణ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన నిందితులు

రామకృష్ణపూర్,బెల్లంపల్లి మందమర్రి పోలీసు స్టేషన్ పరిది లోని ,దొంగతనాలు చేసిన అభరణాలని మంచిర్యాలలో అమ్మదానికి శనివారం మంచిర్యాలకు రఘు యొక్కఆటోలో వెళుతుండగా క్యాథనాపల్లి%ఇ% రోడ్డు వద్ద పోలీసు వారి వాహన తనఖీ చూసి ఆటోని వెనక్కి తిప్పి తిరిగి పారిపోతుండగా పోలీసులకి.అనుమానం వచ్చి వారిని వెంబడించి కుర్మాపల్లి%ఇ% రోడ్డు వద్ద పట్టుకొని విచారించగ వారి చేసిన దొంగతనములను ఒప్పుకోవడంజరిగింది

### వివరాల్లోకి వెళితే....

జల్సా లకు అలవాటుపడ్డ నేరస్తులు సులువుగా డబ్బులు సంపదించుకోవటానికి నేరస్తులు పగలు సమయన మోటర్ సైకిల్ పై తిరుగుతూ తాళం వేసి ఉన్న ఇండ్లను గమనించి రాత్రి పూట వారి వెంట తీసుకు వెళ్ళినా ఇనుప రాడ్ తో ఇంటి తాళాలను పగుల గొట్టి రాత్రిపూట దొంగతనం చేసేవారు.

ఇలా 2024 ఫిబ్రవరి నెల మొదటి వారంలో రాత్రి సమయంలో మంచిర్యాలలోని జాఫర్ నగర్ నందు ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనించి వారి దగ్గర ఉన్న ఐరన్ రాడ్ తో ఇంటి తాళం పగలగొట్టి లోనికి వెళ్ళి బీరువా తెరిచి అందులో గల రెండు బంగారపు ఉంగరాలు,ఒక జత బంగారు చెవి కమ్మలు దొంగలించుకొనివెళ్ళినారు .

మార్చి నెల రెండవ వారంలో సిసిసి నస్పూర్ ఒక ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనించి వారి దగ్గర ఉన్న ఐరన్ రాడ్ తో ఇంటి తాళం పగలగొట్టి లోనికి వెళ్ళి సూట్ కేసు తెరిచి అందులో 50,000/- నగదు ఒక బంగారి చైన్, ఒక జత చెవి కమ్మల బుట్టాలు దొంగలించుకొనివెళ్ళినారు

2024 ఏప్రిల్ నెల లో మాక్స్ షాపింగ్ మాల్ దగ్గర గల సాయి హనుమాన్ నగర్ దగ్గర ఒక ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనించి వారి దగ్గర ఉన్న ఐరన్ రాడ్ తో ఇంటి తాళం పగలగొట్టి లోనికి వెళ్ళి బీరువా తాళం పగలగొట్టి అందులో ఉన్న ఒక బంగారు చైన్,రెండు చిన్న బంగారు గాజులు, 5 బంగారపు ఉంగరాలు మరియు 3 వెండి గిన్నెలు, 2 వెండి చిన్న చేతి కడియాలు(గాజులు), ఒక వెండి కాలి కడియం, రెండు జతల వెండి కాలి పట్టీలు దొంగలించుకొనివెళ్ళినారు .

2024 ఏప్రిల్ నెల రెండవ వారంలో హాజీపూర్ మండలం లోని గుడిపేట్ లో ఒక ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనించి వారి దగ్గర ఉన్న ఐరన్ రాడ్ తో ఇంటి తాళం పగలగొట్టి లోనికి వెళ్ళి బీరువా తాళం పగలగొట్టి అందులో ఉన్న 10 జతల వెండి కాలి పట్టీలు, వెండి కడియంలను, ఒక బంగారు చైన్, చిన్న బంగారపు ఉంగరం 20,000/- దొంగలించుకొనివెళ్ళినారు .

ఇదే రోజున దొంగతనం చేసి తిరిగివస్తు మార్గమద్యలో గల వేంపల్లి లోని ఎస్ బి ఆర్ కాలనీ లో ఒక ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనించి వారి దగ్గర ఉన్న ఐరన్ రాడ్ తో ఇంటి తాళం పగలగొట్టి లోనికి వెళ్ళి ఒక ఎల్ఈడి హెూమ్ థియేటర్ దొంగలించుకొనివెళ్ళినారు

.ఇదే నెలలో మారుతి నగర్ లోని ఒక ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనించి వారి వెంట ఉన్నబ్యాగ్ లో గల ఐరన్ రాడ్ తో ఇంటి తాళం పగలగొట్టి లోనికి వెళ్ళి ఇంట్లో ఉన్న కబార్డులో బీరువా తాళాలు దొరకటం తో . అట్టి బీరువా తాళం తెరిచి అందులో ఉన్న ఒక్కొక్కటి సుమారు తులం నర గల రెండు బంగారి నెక్లెస్ లు మరియు సుమారు 3 తులాలు గల రెండు బంగారి గొలుసులు , ఒక లాప్టాప్ సెల్ ఫోన్ దొంగలించినారు.

నిందితులు సాయి కుటీర్ గద్దెరాగడి దగ్గర లో ఒకఇంట్లోఒకబంగారుగొలుసు, ఒకవెండిపట్టీలు,నగదు, పూజకి సంబందించిన వెండి సామాన్లు దొంగిలించినారు

బెల్లంపల్లిలో స్టేషన్ రోడ్డు కాలనీలోని ఒక ఇంట్లో ఒకబంగారుఉంగురం, ఒకబంగారుచైన్, మూడుచిన్నరింగులుబంగారివి, నగధు 20,000/- దొంగిలించారు.అమ్మగార్డెన్స్ఏరియాలో 25000/- నగదు, ఒకకెమెర ను దొంగిలించారు

బెల్లంపలిలోని బూడిదగడ్డబస్తిలో నితాళంవేసిఉన్నఇంట్లో ఒకజతవెండికడియాలు, ఒకజతచెవికమ్మలు, ఒకబంగారుఉంగురం, ఒక ఫోన్ ను దొంగలించినారు

ఆర్ఆర్.నగర్ లో రెండుఇళ్ళలోఒకబంగారు ఉంగురం,బంగారుచెవికమ్మలు, దొంగలించినారు

బెల్లంపల్లి.ఒకహెూండా మోటర్ సైకల్ ను దొంగలించినారు

# 33 కెవిబస్-బార్,మొత్తం లైన్,క్లియరెన్స్,తోవిద్యుత్ సరఫరా నిలిపివేత...

విద్యుత్ శాఖ ఏడి ఈ సయ్యద్ చిన్న మక్బుల్ భాష.

ప్రజా గొంతుక న్యూస్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల్ జిల్లా.

132/33కె.వి.అలంపూర్ చౌరస్తా సబ్ స్టేషన్ లో 26 మే 2024 ఆదివారం

ఉదయం 9:00 గంటల నుండి 11:00 గంటల వరకు(2గంటలు)యార్డ్-మెయింటెనెన్సుసందర్భంగాబ్యాటరీలుమార్చడానికి 33 కె.విబస్-బార్ మొత్తం లైన్-క్లియరెన్స్ తోవిద్యుత్,సరఫరానిలిపి వేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏడిఈ సయ్యద్ చిన్న మక్బూల్ పాషా పత్రికప్రకటనలోతెలియజేశారు.

పైతెలిపినసమయాలలో 33కె.వి.శాంతినగర్-1, శాంతినగర్-2,ఉండవల్లి, అలంపూర్ చౌరస్తా మరియు అలంపూర్ టౌన్ ఫీడర్ల పరిధిలోని సబ్-స్టేషన్లకు ఉదయం 9:00 నుంచి 11:00 గంటల వరకు విద్యుత్ అంతరాయంఉంటుందనిఆయనతెలియజేశారు

అలాగే,33,కె.విఉండవెల్లి ఫీడరు పరిధిలో ప్రతి వర్షాకాలపుఋతుపవనాలకుముందస్తుగాచేపట్టే మరమ్మత్తు పనుల్లో భాగంగాఒరిగినవిద్యుత్ స్థంబాలను సరిచేయు పనులు మరియు మిడిల్ పోల్స్ఎత్తేపనులుఅలాగే లైన్లనుతాకేచెట్లకొమ్మలను తొలగించే పనులు చేయటం జరుగుతుంది. కావున ఉండవెల్లి ఫీడరు పరిధిలోఉండేఉండవెల్లి, మానోపాడు మరియు ఇటిక్యాల మండలాలకు చెందినఉండవెల్లి,మారమునగాల, జల్లాపురం, కోదండాపురం,ఇటిక్యాలశాసనూల్ మరియు ఆర్. గార్లపాడు సబ్-స్టేషన్ల పరిధిలోఉన్నగ్రామాలకు మరియు (హెచ్ టి) సర్వీసులకు ఉదయం 7:00 గంటల నుండి 11:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయముఉంటుందని విద్యుత్ శాఖ ఏ డి ఈ తెలియజేశారు.

దీనివలన పైన తెల్పిన సమయానుగుణంగా అన్ని 33 కె.వి. ఫీడర్ల పరిధిలో ఉన్న 33/11కె. వి.ఉపకేంద్రాలైనమానోపాడ్,అలంపూర్,చౌరస్తా,శ్రీనగర్, శాంతినగర్, రామాపురం,పెద్దతాంద్రపాడు,రాజోలి,చాగపూర్,ఉండవల్లి, జల్లాపూర్, మారమునగాల,అలంపూర్,భీమవరం,కోదండపురం,ఇటిక్యాల,శాసనూల్, మరియు ఆర్. గార్లపాడు సబ్-స్టేషన్లకు విద్యుత్ అంతరాయం ఉండును.

కావునరైతులు,రైతుసంఘాలనాయకులు,ప్రజాప్రతినిధులు మరియు



వినియోగదారులుఅందరూపైనతెల్పినసమయాలలోజరిగేవిద్యుత్,అంతరాయమునకువిద్యుత్ అధికారులకుసహకరించగలరనీ విద్యుత్ శాఖ ఏ డి ఈ మక్బుల్ భాష విజ్ఞప్తి చేశారు.


## స్కూల్ యూనిఫాంల తయారిని పరిశీలించిన డీఆర్డీఓ అధికారి

మనోహరాబాద్ 25మే(ప్రజా గొంతుక)



మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో మహిళా సంఘం సభ్యులు తయారు చేస్తున్న స్కూల్ యూనిఫాంల తయారీ కుట్టుకేంద్రాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు పరిశీలించారు.మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు కావాల్సిన స్కూల్ యూనిఫాంలను సమాఖ్య మహిళా సంఘాల వారు ఏర్పాటు చేసిన కుట్టుకేంద్రం ద్వారా తయారు చేస్తున్నారు.ఈ కేంద్రాన్ని పరిశీలించిన డీఆర్డీఓ అధికారి మాట్లాడుతూ జూన్ 12న పాఠశాలలు ప్రారంభం అవుతున్నందునా యూనిఫాంలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.శిక్షణ పొందిన సమాఖ్య మహిళ సభ్యులు పిల్లల కొలతల ఆధారంగా యూనిఫాంలను నాణ్యమైన మెటీరియల్ తో,విద్యార్థుల్లో నూతన ఉత్సాహం తేజరిల్లేలా,బిగ్గరగా కాకుండా వదులుగా యూనిఫామ్ లను కుట్టాలని సూచించారు.ఈ సందర్భంగా స్కూల్ యూనిఫామ్ ల తయారీకి కొనుగోలు చేసిన బట్ట నాణ్యతను పరిశీలించి,కుట్టు పని వచ్చిన వారందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం పెంట గౌడ్,సీసీలు కృష్ణ వేణి,విజయలక్ష్మి,శోభారాణి,మహిళా సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరణ తుమ్మేటి సమ్మిరెడ్డికి షోకాజ్ నోటీస్


DISTRICT CONGRESS COMMITTEE
KARIMNAGAR
Dr.Kavvampally Satyanarayana



ప్రజాగొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్:

లి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకొని, వారిని పార్టీ నుండి బహిష్కరించిన %ణజజ% అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ.

లి కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరణ తుమ్మేటి సమ్మిరెడ్డికి షోకాజ్ నోటీస్

హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, ఒళ్ళాల శ్రీనివాస్, ఎండి. సలీం, ఎండి. ఇమ్రాన్, ఎండి సలీం పాషా, వాసాల రామస్వామి గార్లను పార్టీ నుండి బహిష్కరించడంతోపాటు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తుమ్మటి సమ్మి రెడ్డి గారికి షోకాజ్ నోటీస్ అందజేయడం జరుగుతుంది.

హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ఒడితెల ప్రణవ్ బాబు పై ఉద్దేశపూర్వకంగా చేసిన విమర్శలు, కక్షపూరితంగా చేసిన అసందర్భ ఆరోపణలపై స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా అందిన ఫిర్యాదుల మేరకు మరియు అంతర్గతంగా చర్చించుకోవలసిన పార్టీ విషయాలను బహిరంగంగా పత్రికా విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగేలా ప్రవర్తించిన కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, ఒళ్ళాల శ్రీనివాస్, ఎండి. సలీం, ఎండి. ఇమ్రాన్, ఎండి సలీం పాషా, వాసాల రామస్వామి పై ఈ చర్యలు తీసుకుంటున్నట్లు అలాగే వీరిలో కొంతమంది పలుమార్లు కాంగ్రెస్ పార్టీ నుండి ఇతర పార్టీలోకి వలస వెళ్లడం తిరిగి రావడం బిజెపి, బి.ఆర్.ఎస్ పార్టీలకు మరియు ఆ పార్టీలకు చెందిన వ్యక్తులకు అనుకూలంగా వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకత్వంపై సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేయడాన్ని జిల్లా కాంగ్రెస్ తీవ్రంగా పరిగణించింది. నియోజకవర్గంలో ఇటీవల జరిగిన రెండు ఎన్నికల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకుల నాయకత్వంలో కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీలపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం ఉంచి ఓటు వేసినప్పటికీ ఇదంతా తమ ద్వారానే జరిగిందని కేవలం తాము కష్టపడడం వల్లనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓట్లు వచ్చాయి తప్ప కాంగ్రెస్ పార్టీ కానీ పార్టీ అగ్ర నాయకుల ప్రభావం ఏమీ లేదని గత నాలుగైదు మాసాల కింద కాంగ్రెస్ పార్టీలో చేరిన పార్టీ సిద్ధాంతాలు తెలియని వ్యక్తులు నియోజకవర్గానికి సంబంధంలేని నాయకుల ప్రమేయంతో పత్రిక విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేసి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో అయోమయం కలిగే విధంగా ప్రవర్తించడాన్ని, కార్యక్రమాలు చేపట్టడాన్ని, వ్యవహరించడాన్ని జిల్లా కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుంది.కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వీరిపై పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జి చెన్నారెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతోపాటు వారి ఆదేశానుసారం ఈ విధమైన చర్యలకు ఇక ముందు ఎవరూ సాహసించకుండా చేపట్టే కార్యాచరణలో భాగంగా పైన తెలుపబడిన నాయకులను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు పత్రిక ముఖంగా తెలియజేస్తున్నాం.

ఈ క్షణం నుండి వీరికి కాంగ్రెస్ పార్టీ తో గాని, కాంగ్రెస్ పార్టీకి వీరితో గాని ఎలాంటి సంబంధాలు లేవనే విషయాన్ని స్థానిక నాయకులు, మరియు మీడియా మిత్రులు గుర్తించాలని తెలియజేస్తున్నాము.

అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకుడుందని తనకు తానే ప్రచారం చేసుకుంటున్న జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి వ్యవహరించిన తీరును పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు వారిపై వచ్చిన ఫిర్యాదుల మేరకు వారికి కాంగ్రెస్ పార్టీ పక్షాన షోకాజ్ నోటీసు అందజేస్తూ వారికి ఈ నోటీసు అందిన నాటి నుండి వారం రోజుల లోపల వారిపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని తెలియజేస్తున్నాం..

## అక్రమంగా ప్రజా పంపిణీ బియ్యాన్ని రవాణా చేస్తున్న వ్యక్తులపైప కేసు నమోదు



ప్రజా గొంతుక న్యూస్/మంథని/మే 25

అక్రమంగా ప్రజా పంపిణీ బియ్యాన్ని రవాణా చేస్తున్నారని అందిన సమాచారం మేరకు సివిల్ సప్లయర్ మంథని సిరిపురం గ్రామంలో ఒక వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో ప్రజా పంపిణీ బియ్యం 35 క్వింటాళ్లు ఎటువంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తున్నారు. అతని వివరాలు తెలుసుకోగా కాసు రంజిత్ ఆర్/ఓ బిట్టుపల్లి గ్రామం అని, గత కొంతకాలంగా సిరిపురం గ్రామ రేషన్ డీలర్ అయినా పెంచాల రాములు వద్ద తక్కువ రేటుకు బియ్యాన్ని కొని ఎక్కువ రేటుకు అమ్ముకొని లాభం పొందుతున్నానని తెలిపినాడు. సివిల్ సప్లై పోలీస్ స్టేషన్ కి వాహనంతో సహా వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగింది.అని ఎస్ ఐ వెంకటకృష్ణ తెలిపారు

## స్క్రాప్ గోధాంలో చెలరేగిన మంటలు



ప్రజా గొంతుకు ప్రతినిధి వినోద్ కుమార్ మే 25

సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు నియోజకవర్గం గుమ్మడిదల మండలం బొంతపల్లి పారిశ్రామిక వాడలోని మైత్రి డ్రగ్స్ పరిశ్రమ ఎదురుగా ఏర్పాటు చేసిన అక్రమ స్క్రాప్ గోడౌన్ లో చెలరేగిన మంటలుకెమికల్ డ్రమ్ముల నిల్వలు ఉన్నట్టుగా స్థానికుల సమాచారం

భయాందోళన గురవుతున్న స్థానిక పరిశ్రమలు గ్రామస్తులు

భారీగా ఎగిసిపడుతున్న మంటలు ఇప్పటివరకు అందుబాటులో లేని స్క్రాప్ గోధాం యాజమాన్యంప్రమాదం జరిగే అరగంట కావస్తున్న నివారణ చర్యలు శూన్యం మిగతా సమాచారం తెలియాల్సి ఉంది

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పూర్తిచేయాలి జిల్లా అదనపు కలెక్టర్ రమేష్

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మే 25

సంగారెడ్డి జిల్లా లో జూన్ 10వ తేదీ లోపు అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను పూర్తి చేయాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ తెలిపారు స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో శనివారం విద్యాశాఖ అధికారులు,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిని ఆరా తీశారు విద్యార్థులు మంచిగా చదువుకునేందుకు అనువుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పనకు మరమ్మత్తు పనులు చేపట్టినట్లు తెలిపారు. పాఠశాలలు పునఃప్రారంభం నాటికి ఒక్క పని పెండింగ్ లేకుండా అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి పాఠశాలల్లో కావలసిన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలో విద్యుత్, మంచినీరు, మరుగుదొడ్లు, హ్యాండ్ వాష్ ప్లాట్ ఫామ్ వంటి మౌలిక వసతులుతో పాటు చిన్న, చిన్న మరమ్మత్తు పనులు సైతం పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలల్లో మైదానాలను ఉపాధి హామీ పథకం నిధులతో చదును చేపట్టాలని అన్నారు. రానున్న హరితహారం లో పండ్ల మొక్కలు నాటేందుకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మరమ్మతులు పూర్తి కాగానే

వైట్ వాష్ వేయించాలన్నారు.

పాఠశాలల్లో జరుగుతున్న పనుల ఫోటోలు పనులు ప్రారంభించడానికి ముందు, పనులు జరుగుతున్న సమయంలోను, పనులు పూర్తి అయిన తరువాత మూడు రకాల ఫోటోలను భద్రపరచాలని ఆయన పేర్కొన్నారు. జరుగుతున్న

పనులకు ఎక్కడైనా ఆటంకాలు కలిగిస్తే తక్షణం ఎంపిడిఓలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్యలు అలాగే కొనసాగితే తదుపరి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. బిల్లుల చెల్లింపులు జరిగిన ప్రతి పైసా లెక్కలు పక్కాగా ఉండాలని



చెల్లింపు వివరాలను రిజిస్టర్ లో నమోదులు చేయాలన్నారు. ఇంకను చేపట్టాల్సిన పనులుంటే ప్రతిపాదనలు పంపాలని పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాధా కిషన్ , జిల్లా సైన్స్ అధికారి రాజి రెడ్డి,పంచాయతీ రాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు

## సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం మల్లికార్జున పల్లి గ్రామంలో ఎలక్ట్రానిక్ లైన్మెన్ మృతి

ప్రజా గొంతుకు ప్రతినిధి వినోద్ కుమార్ మే 25



మునిపల్లి సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం మల్లికార్జున పల్లి గ్రామంలో విద్యుత్ లైన్మెన్ బాలరాజ్ మరమ్మతులు కారణంగా విద్యుత్ స్తంభం ఎక్కి మరమ్మతు చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్తు రావడంతో స్తంభం పైనే మృతి చెందాడు కేసు నమోదు చేసుకొని పోలీసులు విచారణ చేస్తున్నారు

## తాటి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలు...



ప్రజా గొంతుక ఓదెల:

ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన మ్యడగోని మొగిలి గౌడ్ అనే వ్యక్తి రోజు రిత్య తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి క్రింద పడడంతో కాలు విరగడం జరిగిందని

గమనించిన సహచర గీతకార్మికులు మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.భాదితునికి తక్షణ ఆర్థిక సహాయం అందించాలని మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం ఓదెల మండల ఉపాధ్యక్షులు గట్టు మహేష్ గౌడ్ మరియు గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు మ్యడగోని మల్లేష్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరడం జరిగింది

## జీలుగా విత్తనాలు వావడం వలన భూమికి ప్రయోజనం



రైతులకు సూచించిన ఏవో జమున

ప్రజా గొంతుక ప్రతినిధి శాయంపేట మే 25

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో
సబ్సిడీ పై జిలుగ విత్తనాలు పొలంలో చల్లాలని ఏవో సూచించారు
శాయంపేట మండలం లోని ప్రగతి సింగారం ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో 200 బస్తాలు మరియు %ౄూజూ% శాయంపేట లో 324 బస్తాలు వానాకాలం 2024?25 సీజన్ కు పచ్చి రొట్టె ఎరువుల కింద జీలుగ విత్తనాలు సబ్సిడి పై ఉన్నాయని 30కేజీ బ్యాగ్ 1116 రూపాయలకు అందుబాటులో ఉందని మండల వ్యవసాయ శాఖ అధికారి జమున తెలిపారు కావున ఆసక్తి గల రైతులు పట్టాదారు పాసుపుస్తకం మరియు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రాగలరు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు

## మెప్పిపి పిన్నింటి మధుసూదన్ రెడ్డిజన్మదినశుభాకాంక్షలు



మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్
కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నాగరాజు
ప్రజా గొంతుక /మే 25(రంగా రెడ్డి జిల్లా బ్యూరో

? కొత్తూరు ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం సాయంత్రం పులిమామిడి గార్డెన్లో ఘనంగా జరిగింది. పుట్టినరోజు వేడుకలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నాగరాజు పిఎస్పి పలువురు పాల్గొని పూలమాలతో శాలువాలాతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన...

### - వ్యవసాయ అధికారిని అలివేణి



పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద ఎరువుల దుకాణాన్ని శనివారం పెద్దపల్లి వ్యవసాయ అధికారిని అలివేణి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలోని ఎరువులు, క్రిమిసంహారక మందులు, మరియు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఏవో అలివేణి మాట్లాడుతూ,, ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేస్తున్నామని, అందులో భాగంగా శనివారం పెద్దపల్లి పట్టణంలోని, జండా చౌరస్తా వద్ద ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించడం జరిగిందన్నారు. దుకాణం నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రికార్డులు మెయింటెన్ చేయాలని, రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు విక్రయించాలని, రైతులు వ్యవసాయ విస్తరణ అధికారుల సూచనలు తీసుకునే విధంగా సలహాలు ఇవ్వాలని ఆదేశించినట్టు తెలిపారు. అలాగే రైతులు ఆదికృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని సూచించారు. రైతు వేదికల వద్ద అందుబాటులో ఉండే వ్యవసాయ విస్తరణ అధికారుల సూచనల మేరకు పంటలు సాగు చేసి, ఎరువులు, విత్తనాలు వాడుకోవాలన్నారు. పచ్చిరొట్ట పంటలు సాగు చేసి, భూసారాన్ని పెంచుకొని, రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలని సూచించారు నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే షాప్ లైసెన్స్ రద్దుచేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## అగ్రిటెక్ బ్రాంచ్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:

రైతులకు ఉపయోగకరమైన పని ముట్లు అతి తక్కువ ధరలకే అమ్మడం జరుగుతుందని మాజీ సర్పంచ్ బలుముల తిర్పతయ్య డిండి మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్రకుమార్ విచ్చేసి అగ్రిటెక్ బ్రాంచ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజినేని వెంకటేశ్వర రావు,సునీత జనార్దన్ రావు,గిరామోని శ్రీను,బలముల తిరుపతయ్య,పున్న లింగమయ్య,తండు చంద్రయ్య గౌడ్,పొనుగోటి రవీందర్ రావు,గుర్రం సురేష్,ఎండి రషీద్,పీర్ మహమ్మద్,ఎండి బాసీత్,కటికర్ల కరుణాకర్,ఐలేష్ చారి,మైనొద్దీన్,ఎండి జహంగీర్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మహిళా నాయకురాలు భర్తను పరామర్శించిన రవీంద్ర కుమార్



ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:

డిండి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ మహిళా నాయకురాలు కొమ్ము ప్రమీల భర్త అనారోగ్యంతో బాధపడుతుండడంతో శనివారం మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్రకుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజినేని వెంకటేశ్వర రావు,సునీత జనార్దన్ రావు,గిరామోని శ్రీను, బలముల తిరుపతయ్య,పున్న లింగమయ్య,తండు చంద్రయ్య గౌడ్,పొనుగోటి రవీందర్ రావు,గుర్రం సురేష్,ఎండి రషీద్,పీర్ మహమ్మద్,ఎండి బాసీత్,కటికర్ల కరుణాకర్,ఐలేష్ చారి,మైనొద్దీన్,ఎండి జహంగీర్ పాల్గొన్నారు.

## విత్తన కొనుగోలుపై రైతులకు అవగాహన నిర్వహించిన...



**- ఏఈఓ వి. కిరణ్ కుమార్**

ప్రజా గొంతుక ఓదెల : ఓదెల మండలంలో

వానాకాలం పంటల సాగులో విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని పొత్కపల్లి ఏఈఓ వి. కిరణ్ కుమార్ తెలిపారు. శనివారం ఓదెల మండలం జీలకుంట గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని, లైసెన్స్ ఉన్న డీలర్ వద్ద మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. పంట దిగుబడి వచ్చే వరకు, పంట కాలం పూర్తయ్యే వరకు రసీదు జాగ్రత్తగా భద్రపరచుకోవాలన్నారు. రసీదులో విత్తన కంపెనీ పేరు, రకం, బ్యాచ్ నెంబర్ ,లాట్ నెంబర్, రేటు ఉండాలన్నారు. ప్యాకెట్ మీద తయారీ తేదీ, కాలం ముగిసిన తేదీ చూసుకోవాలన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించాలి

/ఎండి జహంగీర్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ప్రాధమిక వైద్య కేంద్రాన్ని సర్వే చేసిన సిపిఎం పార్టీ మున్సిపల్ కమిటీ. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీ జాతీయ రహదారికి అత్యంత దగ్గరగా ఉన్నటువంటి ప్రాధమిక వైద్య కేంద్రం కేంద్రంగా ఉంది ఈ హాస్పిటల్లో 16 మంది వైద్యులు ఉండాల్సిన చోట ఆరుగురు వైద్యుల తోటి అరకొర వైద్యం చేస్తున్నారని అన్నారు. డయాలసిస్ సెంటర్లో డయాలసిస్ డాక్టర్ పర్యవేక్షణలో నిర్వహించాల్సిన డయాలసిస్ నిర్వహించ కుండా టెక్నీషియన్ ద్వార నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతోటీ చెలగాట మాడుతున్నారని అన్నారు. వంద పడకల ఆసుపత్రి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరారు. అదేవిధంగా పేదలకు అందాల్సిన ఉచిత నాణ్యమైన వైద్యాన్ని ప్రజలకు అందించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. బస్తీ దావఖానలో ఎల్లవేళలా డాక్టర్లు మరియు సిబ్బంది అందుబాటులో ఉండాలని మరియు అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి. పాషా,గడ్డం వెంకటేష్,మున్సిపల్ కార్యదర్శి బండారునరసింహా,సిపిఎం పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపగోని. లక్ష్మణ్ గౌడ్,నాయకులు ఆకుల ధర్మయ్య,బత్తులదాసు, ఉష్కాగుల. శ్రీను, ఎండి. ఖయ్యూం పాషా,ఎండి జానీ,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



### పట్టభద్రుల ఉప ఎన్నికలకు అన్ని ఏర్పాట్లను పూర్తి::

# ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి.

**-పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోవాలి.**

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.



ములుగు మే 25 : వరంగల్ - ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశా మని ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 27 న ములుగు జిల్లాలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనున్నదని అన్నారు. జిల్లాలో మొత్తం 10,299 మంది పట్టభద్రుల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని అన్నారు. ఇందులో 6,587 మంది పురుషులు 3,712 మంది స్త్రీ లు ఉన్నారని తెలిపారు. జిల్లా పరిధిలో పట్టభద్రుల ఓటర్లందరికి ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని అన్నారు.

ములుగు జిల్లా వ్యాప్తంగా 7 రూట్లు, 12 లోకేషన్లు, 17 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, ములుగు మండలం లో 4 , వెంకటాపూర్మండలంలో 2 , గోవిందరావుపేట 2, ఏటూరు నాగరం మండలంలో 2, మంగపేట మండలంలో 2, వెంకటాపురం మండలంలో 2, తాడ్వాయి, కన్నాయి గూడెం , వాజేడు మండలాలలో ఒక్కొక్క పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

మే 27న జరుగనున్న పోలింగ్ లో ప్రతి ఒక్క పట్టభద్రుల ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలోతెలిపారు.

# ధాన్యం కనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ సిక్తా పట్నాయక్

-కనుగోలు పూర్తయ్యేంతవరకు ప్రతి సెంటరు పనిచేస్తుంది

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట మే 25

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని

ధాన్యం కొనుగోలు ముమ్మరం చేయాలి కొనుగోలు పూర్తయ్య వరకు ప్రతి సెంటర్ పనిచేస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. మండలంలో ప్రగసింగారం వసంతపూర్ కొప్పుల సహకార సంఘాలు మహిళ సంఘాలు ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం కలెక్టర్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా అంతా 88% పూర్త యిందని, శాయంపేట మండల కేంద్రంలో మాత్రమే ఉంది దాదాపుగా 15% ఉంటుందని తెలపడం జరిగింది వర్ష ప్రభావం వల్ల రైతులు కాపాడేందుకు అందుబాటులో ప్రతి రైతుకు పరదాల సౌకర్యం చేస్తాము జిల్లా మొత్తం 160 సెంటర్లో కొనుగోలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు ఐకెపి సెంటర్ల ద్వారా 88% పూర్తి చేశామని తెలపడం జరిగిందిమిగిలిన ధాన్యాన్ని కూడా త్వరగా కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు



# ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న ను భారీ మెజార్టీ తో గెలిపించాలి

**- మంత్రి వర్యులు సీతక్క**

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా ప్రతినిధి:

ఈ నెల 27 వ తేదీన జరగబోయే ఉమ్మడి వరంగల్,ఖమ్మం,నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో,ప్రశ్నించే గొంతుక ప్రజల పక్షాన కొట్లాడిన వ్యక్తి తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు వారిని భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి సీతక్క కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బారాస ప్రభుత్వం తీన్మార్ మల్లన్న పై అక్రమ కేసులు పెట్టి,జైలుకు పంపిన వెన్నుచూపకుండా ప్రజల కోసం నిలబడి కొట్లాడిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అని,ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి నిరుద్యోగులు,ఉద్యోగుల పక్షాన కొట్లాడిన వ్యక్తి తీన్మార్ మల్లన్న కు మీ మొదటి ప్రాధాన్యత ఓటు



వేసి భారీ మెజార్టీ తో గెలిపించి శాసన మండలి కి పంపించాలని పట్ట భద్రులకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. బ్యాలెట్ పేపర్ లో సీరియల్ నెంబర్ 2 పక్కన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో మల్లన్న ను గెలిపించాలని మంత్రి సీతక్క పట్టబద్రులకు విజ్ఞప్తి చేశారు.

# హామీలన్నింటినీ అమలు చేస్తాం



**-హామీలన్నింటినీ అమలు చేస్తాం**
**- బీఆర్ఎస్ హయాంలో అన్ని వ్యవస్థలూ ధ్వంసం**
**-ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి..**
**- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

నల్లగొండ టౌన్:

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసే దిశగా పాలన సాగిస్తుందని, ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరుతూ శనివారం నల్లగొండ పట్టణంలోని ఎంఎన్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన నియోజకవర్గ పట్టభద్రుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో జరిగే ప్రతి ఎన్నికలలోనూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో అన్ని వ్యవస్థలనూ విధ్వంసం చేసిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల న్నింటినీ నిలబెట్టుకుంటామని చెప్పారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేసి తీరుతామని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గ్రాడ్యుయేట్ ఓటర్లంతా తీన్మార్ మల్లన్నకు అండగా నిలిచి గెలిపించాలని కోరారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తకాపు శివసేనారెడ్డి మాట్లాడుతూ.. తీన్మార్ మల్లన్న పోటీలో ఉండడంతో బీఆర్ఎస్ నాయకులు జంకుతున్నారన్నారు. ఆయనను ఓడించేందుకు అనేక కుట్రలు పన్నుతూ దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే రాజకీయాల్లో సమూల మార్పులు తీసుకొస్తానని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే తాను గెలిచినా ఆ తర్వాత రాజీనామా చేస్తానని ప్రకటించారు. గ్రాడ్యుయేట్ ఓటర్లంతా ఆలోచించి ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓట్లతో తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రాడ్యుయేట్ ఓటర్లంతా మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ మనిమద్దే సుమన్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎండీ సలీం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాషం, మైనార్టీ నాయకులు బషీర్, ఎంఏ ఖాన్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# మేడిగడ్డ బ్యారేజ్ బ్రిడ్జిపై రాకపోకలు నిషేధం

**మేడిగడ్డ బ్యారేజ్ బ్రిడ్జిపై రాకపోకలు నిషేధం**
**- సరిహద్దు గ్రామాల ప్రజల ఆందోళన**
**-ద్విచక్రవాహనం వెళ్లేలా గేట్ ఓపెన్**

-మహాదేవపూర్::

భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో నిర్మించిన మేడిగడ్డ బ్యారేజ్ వద్ద బ్రిడ్జి కుంగుబాటుతో తెలంగాణ-మహారాష్ట్ర రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గుంత ఏర్పడటంతో శనివారం అధికారులు గేట్లను మూసేసి రాకపోకలను నిషేధించారు. దాంతో సరిహద్దు గ్రామాల ప్రజలు ఆందోళనకు దిగడంతో ద్విచక్ర వాహనాలు వెళ్లేలా గేటు తెరిచి ఉంచారు. అంతర్రాష్ట్ర వంతెన కావడంతో ఇరు రాష్ట్రాల ప్రజలు అత్యవసరాల నిమిత్తం పనులకు ఈ బ్రిడ్జి ద్వారా రాకపోకలు సాగిస్తారు. గతంలో గోదావరిలో పడవల ద్వారా ప్రయాణించేవారు. బ్రిడ్జి నిర్మాణం తర్వాత చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు ప్రయాణం సులభతరంగా మారింది. మహారాష్ట్ర- ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి ప్రజలు తెలంగాణలోని పట్టణ ప్రాంతాల్లో వాణిజ్య వ్యాపారాలు నిర్వహించడానికి, అత్యవసర పరిస్థితులు, ఆస్పత్రులకు వెళ్లేందుకు ఈ వంతెన ద్వారానే రాకపోకలు సాగిస్తున్నారు. గోదావరి అవతలి ప్రాంతంలో తెలుగువారే కావడంతో తెలంగాణ ప్రజలు ఇచ్చిపుచ్చుకునే ఆనవాయితీ ఉంది. కొద్దిరోజుల కిందట మేడిగడ్డ బ్యారేజీ బ్రిడ్జి కుంగిపోవడంతో మరమ్మతులో భాగంగా శుక్రవారం గేట్లు ఎత్తే సమయంలో భారీ శబ్దంతోపాటు గుంత ఏర్పడింది. అధికారులు శనివారం ఉదయం నుంచి రాకపోకలను నిషేధించారు. దీంతో చుట్టూ గ్రామాల ప్రజలు ఆందోళనకు దిగారు. వెంటనే స్పందించిన నిర్మాణ సంస్థ ఎల్అండ్‌టీ కాంట్రాక్టర్లు, అధికారులు ద్విచక్ర వాహనం వెళ్లేలా గేటు తెరిచి ఉంచారు.

